# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



శనివారం 06, మే 2023 16 పేజీలు




16లో...

## ప్రభుత్వం స్పందించకుంటే దీక్ష చేపడతా

- జూనియర్ కార్యదర్శులది గొంతెమ్మ కోర్కెకాదు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



# మన్‌కీ బాత్ కాదు.. ఆదివాసీల బాధలు వినండి



2లో..

-తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం బహిరంగ సభలో ఆదివాసీ అధికార రాష్ట్రీయమంచ్ జాతీయ నేత బృందాకరత్

భద్రాచలం, ప్రభాతవార్త : ఆదివాసీ పదం అంటేనే మోడీకి భయం అని, ఆదివాసీ హక్కులపై బీజేపీ దాడి చేస్తోందని, ఆదివాసీలను వనవాసీలు అని ఆర్‌ఎస్‌ఎస్ బిజేపీ ప్రచారం చేస్తోందని ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్ అన్నారు. భద్రాచలంలో టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘ రాష్ట్ర మూడవ మహాసభల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా భద్రాద్రి పురవీధుల్లో ఆదివాసీ దండు కదం తొక్కింది.



2వ పేజీలో...

## మహిళా సంఘాలకు లోకోస్ సేవలు

అందుబాటులోకి యాప్
సమగ్ర సమాచారం ఒకేచోట

## పోక్సో కేసులో వ్యక్తికి 20 ఏళ్లు జైలు శిక్ష

16లో..

- తీర్పు చెప్పిన కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జి శ్యాంశ్రీ






## చోరీ కేసును గంటలో చేధించి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

16లో..

-వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్‌వారియర్

## బిజెపి నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

8లో...







# మన్ కీ బాత్ కాదు ఆదివాసీల బాధలు వినండి

(మొదటి పేజీ తరువాయి..)

చీమల బారుల్లా ఆదివాసీ మహా ప్రదర్శన సాగింది. కొమ్ము నృత్యాలు అబ్బురపరిచాయి. ఎక్కపెట్టిన సాంప్రదాయ విల్లంబులు ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల ఆదివాసీ సంస్కృతి ఉట్టి పడింది. అడవి అందాలు పుణ్యక్షేత్రంలో విరబూశాయా అన్న సందంగా స్థానికుల్లో సంబ్రమాశ్చర్యాలు వ్యక్తం అయ్యాయి. భద్రాచలంలో జరుగుతన్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఎజీఎస్) 3వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం భద్రాచలం పట్టణంలో నిర్వహింన ఆదివాసీ మహా ప్రదర్శన బ్రహ్మాండంగా సాగింది. రాష్ట్ర నలుమూలల వివిధ ఆదివాసీ ప్రాంతాల నుం ఆదివాసీలు భద్రాచలం వ్చ ఈ మహా ప్రదర్శనలో పాల్గొన్నారు. స్థానిక బ్రిడ్జి సెంటర్ నుం ప్రారంభమైన ఈ మహా ప్రదర్శన భద్రాచలం పట్టణంలోని క్రీడా మైదానం వరకు సాగింది. ప్రదర్శన సందర్భంగా ఆదివాసీలు తమ సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు చేశారు. కొమ్ము, కోలాట నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విల్లు ఎక్కు పెట్టి సాంప్రదాయ బద్దంగా సాగిన అడుగులు స్థానికులను అబ్బురపరిచాయి. పట్టణ పువీధుల్లో ఆదివాసీల అపురూప జెండా రెపరెపలాడింది. జై ఆదివాసీ అంటూ భద్రాద్రి పురవీధులు మారు మ్రోగేలా నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సభలో బృందాకారత్ పాల్గొని మాట్లాడుతూ ... ఆదివాసీ వనవాసులు కాదు అని బిజేపీ, ఆర్ఎస్ఎస్ గ్రహించాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయలేదని, ఆర్ఎస్ఎస్ వారికి లొంగిపోయిందని అన్నారు. కానీ ఆనాడు ఆదివాసీలు బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, త్యాగాలు చేశారని గుర్తుచేశారు. ఆదివాసీ చట్టాలపై బీజేపీ దాడిచేస్తుందని, అటవీ సంరక్షణ చట్టానికి కేంద్ర బిజేపీ తూట్లు పొడుస్తుందని ఆరోపించారు. గ్రామ సభల అనుమతి లేకుండా చట్టాన్ని మార్పు చేస్తుందని ఆరోపించారు. మోదీకి గ్రామసభలు అవసరం లేదని, ఎందుకంటే మోడీకి అదాని, అంబానీ సభలు కావాలి కాబట్టి ఆదివాసీ గ్రామసభలను గుర్తించడం లేదన్నారు. మోదీ దృష్టిలో ఇండియా అంటే అంబానీ, అదాని ఇండియాగా మోదీ మార్పుచేస్తున్నాడని విమర్శించారు. చదువుకున్న ఆదివాసీ యువతీ, యువకులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. మోడీ మా ఉద్యోగాలు ఎక్కడా అని ఆదివాసీ గిరిజన సంఘం మోదీని నిలదీస్తుందన్నారు. రైల్వే సహా అనేక కేంద్ర పరిశ్రమల్లో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మోదీ 100 సార్లు మన్ కీ బాత్ జరిపావ్ .. కానీ ఒక్కసారి అయిన ఆదివాసీల మాట విన్నవా, పేదల మాట విన్నావా ..? అని ప్రశ్నించారు. మోదీకి ఆదివాసీలు బాదలు పట్టదని, మోదీ అదానీ, అంబానీ మాటలు మాత్రమే వింటాడని ఆరోపించారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో ఆదివాసీలపై దాడులు జరుగుతున్నాయని, క్రైస్తవమతం తీసుకుంటే ఆదివాసీలను ఎస్టీ జాబితా నుండి తొలగిస్తున్నారని పేర్కొన్నారు. ఏ మతం తీసుకోవాలి .. ఏ మతాన్ని నమ్మాలో నిర్ణయించుకునే హక్కు రాజ్యాంగం ఇచ్చిందని, కానీ రాజ్యాంగ హక్కులపై దాడి చేయడం అమానుషం అన్నారు. ఆదివాసీలు సంస్కృతిని మనువాద హిందుత్వ సిద్ధాంతం హైజాక్ చేస్తోందన్నారు. ఆదివాసీ పండుగలు, జీవన విధానంపై సైతం దాడి జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించి వేయడం పట్ల బిజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామని అన్నారు. ఆదివాసీ హక్కులపై జరుగుతున్న దాడిని ప్రతిఘటించే వారి మద్దతును ఆదివాసీలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ బిజేపీకి వ్యతిరేకంగా పెద్ద పెద్ద








మాటలు మాట్లాడుతుంది మంచిది కానీ, రాష్ట్రంలో పోడు భూములకు హక్కులు కల్పించాలని కోరారు. ఆదివాసీలకు చదువుకునే సౌకర్యాలు కల్పించాలని, ఆదివాసీల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని, ఆదివాసీ యువతీ, యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభకు సభాధ్యక్షులుగా టీఏజీఎస్ రాష్ట్ర అద్యక్షులు మాజీ ఎంపీ మిడియం బాబురావు వ్యవహరించగా మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, టీఏజీఎస్ రాష్ట్ర కార్యదర్శి తొడసం భీంరావు, ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, టీఏజీఎస్ రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య, టీఏజీఎస్ రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్, ఆహ్వాన సంఘం అద్యక్షులు పాయం రవివర్మ, టీఐజీఎస్ జిల్లా కార్యదర్శి సరియం కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అన్నవరపు కనకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జే.రమేష్, టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, టీఏజీఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు లోకోస్ సేవలు

(మొదటి పేజీ తరువాయి..)

**ఖమ్మం, ప్రభాతవార్త**

పొదుపు మహిళల ఆర్థిక లావాదేవీలు మరింత పారదర్శకంగా ఉండటానికి దేశవ్యాప్తంగా కొత్తగా లోకోస్ యాప్(నేషనల్ పోర్టల్) అందుబాటులోకి తీసుకొచ్చారు. సంఘాల కార్యకలాపాల వివరాలు ఇకపై ఇందులోనే పొందుపరచనున్నారు. ఇప్పటివరకు పొదుపు సంఘాల వ్యవహారాలను రాష్ట స్థాయిలో మదింపు, అనుశీలన చేసేవారు. కేంద్ర పేదరిక నిర్మూలన సంస్థ సూచన మేరకు దీన్ని అందుబాటులోకి తీసుకురావడంతో ప్రక్రియలో మార్పు వచ్చింది.

### ప్రత్యేక శిక్షణ..

యాప్‌పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి అదనపు డిఆర్‌డిఓ, సిబిఓ ఆడిటర్ల, డిపిఎం సంస్థాగత వ్యవహారాలు చూపే అధికారులకు హైదరాబాద్ రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చారు. వీరు మండలాల వారీగా తర్ఫీదు ఇస్తున్నారు. ఈనెలాఖరు నాటికి పూర్తిచేసి, మే నుంచి సంఘ సభ్యుల వివరాలను లోకోస్ యాప్‌లో నమోదు చేయడానికి కసరత్తు చేస్తున్నారు.

### పారదర్శకత పెంచాలే...

పొదుపు సంఘాల వివరాలు, ఆర్థిక వ్యవహారాలను ఇది వరకు విఓఎలు (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు) నిర్వహించేవారు. ఒక్కో సంఘానికి ఒక్కొక్కరిని నియమించారు. వీరు సెర్ప్‌కు జవాబుదారీ ఉంటారు. విఓఏ కూడా సదరు సంఘంలో సభ్యురాలే కావడంతో పారదర్శకత లోపిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెర్ప్ ఉద్యోగినే జవాబుదారీగా చేసే పారదర్శకత పెరగడంతో పాటు సంఘాల పనితీరులో మెరుగైన ఫలితాలు ఉంటాయంటున్నారు.

### గతంలో వేర్వేరుగా..

సంఘాల పనితీరు, ఆర్థిక లావాదేవీలు, ఇతర వివరాల నమోదుకు ఒక్కో రకం యాప్‌లో నమోదు చేసేవారు. ఇకపై అన్ని వివరాలను లోకోస్‌లోనే నమోదు చేయనున్నారు. పొదుపు సంఘాల్లో మహిళలు చేరినప్పుడు వారి ఆర్థిక స్థితిగతలు, తీసుకున్న అప్పులు, చెల్లించిన వడ్డీలు, సంఘ సభ్యత్వం తీసుకున్న తర్వాత ఆర్థికాభివృద్ధి, బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు, చెల్లించిన వాయిదాలు, కుటుంబ ఆర్థికస్థితి, సామాజిక అభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన, కొనసాగిస్తున్న వ్యాపారం, లాభాలవంటి వివరాలు ఇందులో ఉంటాయి. ఒక్కో సభ్యురాలికి సంబంధించిన పూర్తి సమాచారం ఇందులో ఉంటుంది.

### వివరాలు పొందుపరుచుతాం..

మహిళా సంఘాల సమాచారాన్ని లోకోస్ యాప్‌లో పొందుపర్చనున్నాం. హైదరాబాద్‌లో శిక్షణ పొందినవారు ప్రస్తుతం జిల్లాలో తర్ఫీదు ఇస్తున్నారు. యాప్‌లో మహిళల అన్ని వివరాలు నమోదవుతాయి.

# మంత్రి కేటిఆర్‌కు స్వాగతం పలికిన నగర మేయర్, జిల్లా కలెక్టర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ హనుమకొండ జిల్లాలోని అభివృద్ధి పనులకు శంకుస్థాపన పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు శుక్రవారం కిట్స్ కళాశాల మైదానానికి హెలికాప్టర్ ద్వారా నగరానికి చేరుకున్న రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావకు పూలమొక్క, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ బల్దియా కమిషనర్, ఇంచార్జి పి. ప్రావీణ్య ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ప్రముఖ వ్యాపారవేత్త మాంగల్య షాపింగ్ మాల్స్ అధినేత కాసం నమ:శివాయ ఉన్నతాధికారులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌ను ఆదా చేసుకోవాలి

**మరిపెడ, మే5, ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారులు నాణ్యమైన విద్యుత్ వైర్లను వాడుకొని విద్యుత్‌ను ఆదాచేయాలని మరిపెడ ఏడిఈ లోక్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో ఏఈ పావని ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతవారోత్సవాల్లో భాగంగా ప్రజలకు విద్యుత్ ఆదాపై దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినియోగదారులు గుండ్రని బల్బ్‌లకు బదులుగా ఎల్ఈడి బల్బ్‌లను, కుక్కర్‌లకు బదులుగా ప్రెషర్ కుక్కర్‌లను వాడుకొని ఇంట్లో ఎవరు లేనిసమయంలో ఫ్యాన్, లైట్‌లు ఆపివేయాలన్నారు. ఐఎస్ఐ మార్క్ కలిగిన విద్యుత్ పరికరాలను మాత్రమే వాడాలన్నారు. రైతులు డిఎస్ఎం పద్ధతులను తప్పక పాటించినట్లైతే విద్యుత్‌ను ఆదాచేయడంతోపాటు విద్యుత్ ప్రమాదాల నుండి ప్రజలు, రైతులు రక్షణ పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో రుబీన, రమణయ్య, వీరన్న, బిక్కు, మాలు, సైదులు, కట్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించడమే లక్ష్యం..

## -బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నర్సింగరావు

## -సింగరేణి విశ్రాంత ఉన్నతాధికారి కొమ్మిడి భూమారెడ్డి

**కాటారం, మే 5, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ బిఆర్ఎస్ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా కృషి చేస్తామని రిటైర్డ్ డిఎస్‌పి, బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నర్సింగరావు, సింగరేణి విశ్రాంత ఉన్నతాధికారి కొమ్మిడి భూమారెడ్డి అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని బొమ్మ మల్లారెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ రాష్టంలో హ్యాట్రిక్ సాధించడం తథ్యం అని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ తరపున అధిష్టానం ఎవరిని నియమించిన కానీ పార్టీ ఆదేశానుసారం ప్రచారం నిర్వహిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు. బిఆర్ఎస్ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా తాను స్వయంగా క్రీయాశీలక రాజకీయాల్లోకి వచ్చానని భూమారెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ సారధ్యంలో వారి ఆదేశాల మేరకు పార్టీ పటిష్టత కోసం కృషి చేయడం జరుగుతందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సిఎం కేసిఆర్ నేతృత్వంలో రాష్టం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. సచివాలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారని, కేసిఆర్ ఎంతో ఆలోచన విధంగా దేశంలోనే నంబర్ వన్‌గా తెలంగాణ రాష్ట సచివాలయానికి ఒక గుర్తింపు తెచ్చారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఢిల్లీలో కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కేసిఆర్‌ను దేశానికి ప్రధానిగా, రాష్టంలో కేటిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తమ అభిమతమని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. తాము ఎవరికి కూడా పోటీ కాదని, బిఆర్ఎస్ పార్టీ పటిష్ట పరుచడమే తమ లక్ష్యంగా వారు పేర్కొన్నారు. మంథని నియోజకవర్గం ఒకప్పుడు 7మండలాలుగా విస్తరించి ఉండేదని సిఎం కేసిఆర్ కృషి వల్ల అందరికీ పారదర్శక పాలన లభించాలని నియోజకవర్గంలో మరో రెండు మండలాలను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా జిల్లాలను ఏర్పాటు చేసి జిల్లాకేంద్రాలను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి సమస్యలను త్వరితగతిన పరిష్కరమయ్యేల చూస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో కాళేశ్వరంలాంటి అతిపెద్ద ప్రాజెక్టులు నిర్మించి ఈప్రాంత అభివృద్ధికి సిఎం కేసిఆర్ పెద్దపీట వేశారన్నారు. రాష్టంలో మరింత అభివృద్ధి జరుగాలంటే బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించి విజయఢంఖా మోగించాలని, ఇందుకుగాను ప్రతిఒక వర్గం గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈసమావేశంలో వారితో పాటు కమాన్‌పూర్ మాజీ ఎంపిపి మల్యాల రాంచంద్ర గౌడ్, మండల నాయకులు బొమ్మ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌతమి బుద్ధుని జయంతి వేడుకలు

కార్పొరేషన్, మే 5 ప్రభాతవార్త

ఎస్‌సి బిసి మైనార్టి ప్రజాసంఘాల జెఎసి కార్యాలయంలో శుక్రవారం గౌతమ బుద్ధుని 2567వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా కన్వీనర్ డాక్టర్ కెవి కృష్ణారావు, కో కన్వీనర్ గుంతేటి వీరభద్రం బుద్ధుని చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం వీరు మాట్లాడుతూ దేశపు ప్రథమ సామాజిక విప్లవకారుడు బుద్ధుడు అన్నారు. అతని మార్గాలు ప్రస్తుత సమాజానికి ఎంతో అనుచరణీయమన్నారు. అహింస, ప్రేమ, సమభావం అనే అంశాలపై ప్రజలను జాగ్రత్త పరిచిన మహాజ్ఞాని అన్నారు. సత్యాన్వేషణలో జీవితాలను సాగించాలని, వాంఛలను అదుపు లోకి పెట్టుకోవాలని. అప్పుడే ఆనందమయ జీవితాన్ని పొందవచ్చునని ఉద్బోధించారన్నారు. జ్ఞాన వెలుతురు కోసం ఒంటరిగా బయలుదేరి కఠోర సాధన తరువాత విప్లవాత్మమైన



ధర్మదీపంను కనుగొని దానిని సమస్త జనాలకు అందించిన మహా వ్యక్తి అన్నారు. ఒక వేళ ఏదైనా ఒక మతాన్ని ఎంచుకోవాల్సి వస్తే నేను బౌద్ధాన్ని ఎంచుకుంటానని ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఆరోజుల్లోనే అన్నాడంటే దాన్ని గొప్పతనం ఎమిటో అర్థం అవుతుంద న్నారు. బుద్ధం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి ఇవి ప్రతి ఒక్కరికి అనుచరణీమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కో కన్వీనర్లు బాదావత్ భద్రునాయక్,



షేక్ అబ్దుల్ రహమాన్, పెరుగు వెంకటరమణ, నజీమ, సంజీవరాఉవ, షేక్ మస్తాన్, దొడ్డా శ్రీనివాస్‌రెడ్డి, దాసరి శ్రీను, అచల్, సోమరాజు, ఉపేంద్ర నాయక్, రమ్య, బాసటి హనుమంతరావు, పల్లపు సోమరాజ్, చంద్రశ్రీ, శంకర్, ఆంజనేయులు నాయుడు, ఎల్.ఎన్.రావు ముదిరాజ్, వినోద్‌నాయక్, అన్వేష్ గాదరి బాబు, జింగివల్లి రవి, మధుగౌడ్, అడపా ప్రవీణకుమార్, దిలీప్‌కుమార్, స్వాతి, అన్నపూర్ణ, దొడ్డా శ్రీనివాసరెడ్డి, చింతపల్లి వెంకటేశ్వర్లు నాగలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### అతిగా మద్యం సేవించి యువకుడి మృతి

కారేపల్లి, ప్రభాతవార్త, మే 5



మద్యానికి బానిస అయిన యువకుడు అతిగా మద్యం సేవించి దాబాపై నిద్రిస్తున్న క్రమంలో ఎవరూ గమనించకపోవడంతో రెండు రోజుల తరువాత కుటుంబసభ్యులు ఆచూకి కోసం చర్యలు చేపట్టడంతో దాబాపై మృతి చెందిన సంఘటన సింగరేణి మండలం గాదెపాడులో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం గాదెపాడు చెందిన జక్కుల వినయ్(25) మద్యానికి బానిస అయ్యాడు. నాలుగురోజులుగా వినయ్ తల్లి నాగమణి వేరే ఊరు వెళ్లగా వారి ఇంటిముందే ఉన్న దాబాపైకి వెళ్లి పడుకున్నాడు. అయితే ఎవరూ గమనించకపోవడంతో ఊరికి వెళ్లాడనుకుని బంధువుల ఇళ్లలో ఆచూకి కోసం కుటుంబసభ్యులు వెదకటం ప్రారంభించారు కాగా ఇంటి పరిసరాల్లో శుక్రవారం వెతుకుతుండగా దుర్వాసన రావడంతో వినయ్ మృతదేహాన్ని గమనించారు. దీనికి సంబందించి వినయ్ తల్లి నాగమణి ఇచ్చిన పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్ఐ రామారావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### కార్యదర్శులు రెగ్యులర్ చేయాలి



తిరుమలాయపాలెం, మే 5, ప్రభాతవార్త :

జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డికి పంచాయితీ కార్యదర్శుల అధ్యక్షుడు వినోదు, యాకయ్యలు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ కార్యక్రమానికి కందాల ఉపేందర్‌రెడ్డి రాగా అక్కడే దీక్షలో కూర్చున్న పంచాయితీ కార్యదర్శులు ఎమ్మెల్యేకి వినతిపత్రం అందించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి ఆయన ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయి. అంటే పంచాయితీ కార్యదర్శుల పాత్ర కీలకంగా ఉందని 4సంవత్సరాలు పూర్తి కావస్తున్న రెగ్యులర్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని, వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వినోద్, యాకయ్య, రాజ్‌కుమార్, రాహుల్, ప్రసన్నకుమార్, నాగేశ్వరరావు, వసంత, పావని, అనిత, కవిత, సోనాలి తదితరులు పాల్గొన్నారు.

### శాంతినిలయానికి రూ.10వేలు ఆర్థిక సహాయం



వైరా, మే05,ప్రభాతవార్త:

ప్రముఖ డాక్యుమెంటర్ రైటర్ మందడపు రామారావు మనువడు చావా ప్రదీప్‌కుమార్, విశ్వశాంతి దంపతుల కుమారుడు చావా రుద్రాన్ష్ జన్మదిన వేడుకల సందర్భంగా శాంతి మానసిక వికలాంగుల నిలయానికి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. కారల్‌మార్క్స్ జన్మదినం సందర్భంగా అనాథ దివ్యాంగ పిల్లల మధ్య కేకను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, మందడపు రామారావు, చంద్రకళ, ఉపేంద్ర, శాంతినిలయం సిస్టర్స్ ప్రేమ, శృతి, శ్యామల, రోషారియా, సంజు, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## పెళ్ళింట విషాదం...

### ఒక వైపు అక్క పెళ్ళి మరోవైపు తమ్ముడు మృతి

టేకులపల్లి, మే 5 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో శుక్రవారం పెళ్ళింట విషాదం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రవీందర్ వాణిల దంపతుల కుమార్తె వివాహం ఒక వైపు ఆనందోత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా జరుగుతుండగా మరో వైపు పెళ్లి కూతురు తమ్ముడు రేవంత్ (22) అస్వస్తకు గురికాగా కుటుంబ సభ్యులు హుటాహుటిన కొత్తగూడెం తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు దృవీకరించడంతో అకుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మరణ వార్త పెళ్లి కూతురుకి తెలియకుండా భాధను దిగమింగుకొని కుటుంబ సభ్యులు, బంధువులు కూతురిని అత్తగారింటికి సాగనంపిన అనంతరం తమ్ముడి మృతదేహాన్ని ఇంటికిచేర్చి దహనసంస్కారాలు నిర్వహించారు. ఒకే ఇంట ఏకకాలంలో ఇలాంటి సంఘటనలు జరగడంతో ఆ వార్త విన్న ప్రతీ ఒక్కరూ కంటతడి పెట్టారు. ఇక ఆ కన్నతల్లిదండ్రుల భాధ వర్ణనాతీతం,

### సెక్రెటరీల సమ్మెకు ప్రజాసంఘాల సంఘీభావం



ఎర్రుపాలెం ప్రభాతవార్త:

తమ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎండీఓ ఆఫీస్ ప్రక్కన సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలను గురువారం పీఆర్‌టియు-టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో కలుసుకుని వారి సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగరావు, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ సెక్రటరీలు నియామకమై 4 సంవత్సరాలు గడుస్తున్నా వారిని రెగ్యులర్ చేయకపోవడం శోచనీయమని, రెండు సంవత్సరాల అనంతరం రెగ్యులర్ చేయాల్సి ఉండగా చేయక పోవడం ప్రభుత్వం మాట తప్పడమే అవుతుందన్నారు. ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా వాళ్ళతో పని చేయిస్తూ కనీసం సాధారణ సెలవులు కూడా వారు పెట్టుకునే వీలు కల్పించక పోవడం వారితో వెట్టి చాకిరీ చేయించడం అవుతుందని చిది చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఓట్ సోర్సింగ్ సెక్రెటరీలను జూనియర్ పంచాయతీ సెక్రటరీలగా మార్చి వారికి కూడా పే స్కేల్ మంజూరి చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పీఆర్‌టియు అండగా ఉంటుందని పేర్కొన్నారు. సమ్మెకు సంఘీభావం తెలిపిన నాయకులకు పంచాయతీ సెక్రటరీల సంఘబాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సంఘీభావం ప్రకటించిన వారిలో పీఆర్‌టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.సంగిరెడ్డి, పి.బాలకృష్ణ,జె.గుర్నాధరెడ్డి, ఫిలిఫ్, లింగ య్య, బాబురావు, లక్ష్మారెడ్డి, గిరిబాబు, నాగభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

ముదిగొండ, మే 5, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముదిగొండ పరిసర ప్రాంతాలలో నేడు విద్యుత్ లైన్ల మెయింటెనెన్స్, విద్యుత్ లైన్‌లకి అడ్డ వచ్చినటువంటి కొమ్మలను నరకడం జరుగుతుందని, ముదిగొండ, వెంకటాపురం పరిసర ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ముదిగొండ ఎఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ముదిగొండ, మే 5, ప్రభాతవార్త :

మండలంలోని గోకినేపల్లి, వల్లభి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం డీఆర్డీఏ పీడీ విద్యావందన పరిశీలించారు. అనంతరం ధాన్యం కాటాలు వేసి తరలించేందుకు జిల్లా సప్లై అదికారులతో మాట్లాడి లారీలను ఏర్పాటు చేస్తున్నట్లు , కాటాలు వేసిన ధాన్యాన్ని తరలిస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, చిన్న వెంకటేశ్వర్లు, కల్పన, సీసీలు అనురాధ, రామారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసైన వ్యక్తి మృతి



పెనుబల్లి, మే 5, ప్రభాతవార్త

మద్యం మత్తులో వియం. బంజర్ రింగ్ సెంటర్లో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వియం. బంజర్ పోలీస్‌లు తెలిపిన కథనం ప్రకారం.. ఏలూరు జిల్లా, చాట్రాయి మండలం, నర్సన్నపేట గ్రామానికి చెందిన పరిమి వెంకటేశ్వర్లు (55) నిత్యం మద్యం సేవించి ఊరూరా తిరుగుతుంటాడు. ఈ క్రమంలో పెనుబల్లి మండలంలో బంధువుల ఇంటికి వచ్చి మద్యం సేవిస్తూ శుక్రవారం ఉదయం మద్యం సీసాతో సహ పక్కనే పెట్టుకుని రింగ్ సెంటర్లో మృతిచెందాడు. స్థానికులు పోలీస్‌లకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో హుండీ నగదు చోరీ

పెనుబల్లి, మే 5, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎద్ల బంజర్ గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయంలో ఈ నెల 2వ తేది రాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు ఆలయంలో ప్రవేశించి ఆలయ మండపంలో ఉన్న హుండీ పగలగొట్టి సుమారు రూ. 10 వేల భక్తుల కానుకలను దొంగిలించినట్లు గమనించి ఆలయ చైర్మన్ గోపిశెట్టి సుబ్బారావు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఇన్ఫినైట్ కంప్యూటర్ సొల్యూషన్స్ కంపెనీకి

# 10 మంది ఎస్.బి.ఐ.టి విద్యార్థులు ఎంపిక



*ఖమ్మం విద్యా విభాగం, మే 5, ప్రభాతవార్త:*
ప్రముఖ భహుళజాతి కంపెనీ ఇన్ఫినైట్ సొల్యూషన్స్ కంపెనీవారు హైదరాబాదులో వి.బి.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన డ్రైవ్‌లో 10 మంది ఎస్.బి.ఐ.టి విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బి.టెక్. సి.ఎస్.ఇ., ఈసి విద్యార్థుల కోసం నిర్వహించిన డ్రైవ్‌లో అర్హులైన 10 మంది విద్యార్థుల ఎంపిక చేయడం హర్షనీయమని అన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొదట 80 మంది విద్యార్థులు హాజరు కాగా, 49 మంది విద్యార్థులు తదుపరి రౌండ్‌కు ఎంపికయ్యారని తెలిపారు. వార్షిక వతనం రూ. 4.5 లక్షలతో10 మంఇ విద్యార్థులను ఎంపిక చేయడం హర్షించదగిన విషయమన్నారు. ఇలాంటి కంపెనీల ఎంపిక ప్రక్రియలలో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఎంపికై ఉపాధి పొందాలని ఆకాక్షించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి ధాత్రి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, 230 ప్లేస్‌మెంట్ లతో అగ్రస్థానంలో నిలిచారని అన్నారు. ప్రిన్సిపల్ డా. రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం కంపెనీ ఆధారిత ప్రోగ్రామ్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించారని, భవిష్యత్‌లో వమరిన్ని కార్యక్రమాలు కొనసాగుతాయని ఈ సందర్భం గా విద్యార్థు లను అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్ డా. ఏ.వి.వి శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా. జి. సుభాష్‌చందర్ , డా. జె. రవీంధ్రబాబు, టి.పి.ఓలు ఎస్ సవిత, ఎ.మల్లిఖార్జున్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

# యువత విశాల దృక్పథంతో ఆలోచించాలి




*హసన్‌పర్తి ప్రభాతవార్త మే 05:*
చదువుకునే యువతీ యువకులు భారతదేశ అభివృద్ధి కోసం విశాల దృక్పదయును కలిగి ఆవిష్కరణల చేయాలని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సూచించారు. శుక్రవారం హసన్ పర్తి సమీపంలోని కాకతీయ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్దులను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ మన దేశం కన్నా ఎంతో వెనుకబడి ఉన్న దేశాల గొప్ప ఆవిష్కరణలు చేసి ముందంజంలో ఉన్నాయని మనం మాత్రం చిన్న అపోహలకు తావిస్తూ కులాలు మతాలు దేవుళ్ళు దయ్యాలు అంటూ ఇక్కడే పడి ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రతిఒక్క విద్యార్థి చురో పదిమందికి ఉపాధిని కల్పించే దిశగా ఆవిష్కరణలు చేసే ఆలోచనను పెంచుకోవాలని సూచించారు. ఏదో ఒక ఉద్యోగం సంపాదించడం ధ్యేయంగా పెట్టకోకుండా కొంత కష్టమైనా నూతన ఆవిష్కరణల వైపు ఆలోచన చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీ కాంతాతరావు, ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్, ఉడతల సతీష్ బాబు, శంకర్ నాయక్, కడియం శ్రీహరి, పార్లమెంటు సభ్యుడు పసునూరి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మే 7న జరిగే కార్మిక సమావేశాన్ని జయప్రదం చేయండి

### రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్



*మామునూర్ ప్రభాతవార్త మే 05:*
మేడే ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 7 తారీకున జనగామ జిల్లా కేంద్రం లో జరిగే కార్మిక సమావేశానికి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జమప్రదం చేయాలని బిఎన్అర్ కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకోండ సంపత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ చికాగోలొ చిందిన రక్తం బొట్టు నుండి కార్మికుల త్యాగాల పలితంగా సాధించుకున్న హక్కులను గుర్తు చేసుకుంటూ ఈ మేడే ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఎన్అర్ కెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న పాల్గొని కార్మికులు ఏవిదంగా తమ సమస్యలపై పోరు చేస్తూ ముందుకు నడువాలనే విషయాలపై కార్మికులకు తెలియపరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజిముద్దిన్, దేవురుప్పల బిక్షపతి, బుగులయ్య, రవి, ప్రశాంత్, పాషా, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ చేతుల మీదుగా కెసిఆర్ కప్పు ప్రధానం

### బహుమతి అందుకుంటున్న జయగిరి టీం సభ్యులు

*హసన్‌పర్తి ప్రభాతవార్త మే 05:*
ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్, కాకతీయ క్రికెల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసిఆర్ ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్న మెంట్ విజేతలకు శుక్రవారం ఐటి శాఖ మాత్యులు కల్వకుంట్ల తారన రామారావు బహుమతులు అందజేశారు. మండల కేంద్రంలోని ఎర్రగట్టుగుట్ట సమీపంలో గల ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన బహుమతి ప్రధానోత్సవం కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులను అందజేశారు సుమారు 55 నిర్విరామంగా వర్దన్న పేట వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల స్థాయిలో నిర్యహించిన ఈ పోటీల్లో 100కు పైగా టీంలు పోటీపడ్డాయి. సూపర్ 8 కె 8 టీములు చేరుకొని పోటీ పడగా అందులో గగులోత్ నాయక్ తండ టీం ప్రథమ స్దానం జయగిరి గ్రామ రెండవ స్థానంలో గగులోత్ నాయక్ తండ టీం ప్రథమ స్థానం జమగిరి గ్రామ రెండవ స్థానంలో నిలిచాయి. ప్రథమ స్థానానికి కప్పుతో పాటు లక్ష 16 రూపాయలు రెండవ స్థానానికి 50వేల 16 రూపాయలు బహుమతులను అందజేశారు. ఆరూరి గట్టుమల్లు ఆధ్వర్యంలో అరూరి విశాల్ చేపడుతున్న సేవలను కటీఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్న పేట ఎమ్మెల్యే సతీష్ బాబు లతోపాటు స్థానిక నాయకులు కార్పొరేటర్ జక్కుల శ్రీనివాస్ రజిత సిరంగి సునీల్ కుమార్ శోభారాణి లతోపాటు 66వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు పావిశెట్టి శ్రీధర్ ఒకటో డివిజన్ అధ్యక్షుడు నరేడ్ల నరేడ్ల శ్రీధర్ వేసెం సురేందర్ రెడ్డి పల్లాల శ్రీకాంత్ శ్రావన్ బోడ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సోకేసులో వ్యక్తికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

*ఆళ్లపల్లి ప్రభాతవార్త:*
మండల కేంద్రంలో వెంకటాపురం గ్రామపంచాయతీలో 23.09.2020న ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓ మైనర్ బాలికను వివాహం చేసుకుంటానని నమ్మించి వస పరుచుకున్న వ్యక్తిపై 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిలాన జడ్జి స్పెషల్ జడ్జి శుక్రవారం తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళ్లే పెద్ద వెంకటాపురం గ్రామపంచాయతీకి చెందిన మైనర్ బాలిక తండ్రి లేని సమయంలో అదే గ్రామానికి చెందిన తాటి ప్రవీణ్ బలవంతంగా శారీరకంగా వాడుకున్నాడని, వివాహం చేసుకోమని కోరగా నిరాకరించి బెదిరించాడని గ్రామపెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టగా పెళ్లికి అంగీకరించి పారిపోయడాని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి పారిపోవడంతో తన కూతురు పనికి వెళ్తానని చెప్పి ఇంట్లో ఉన్న పురుగులమందు తాగడం వలన గమనించిన తల్లిదండ్రులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అదే రోజు ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు అవ్వడంతో 4.10.2023న తన కూతురు చనిపోయిందని తెలపడంతో అప్పటి ఇల్లందు డిఎస్పి రవీందర్‌రెడ్డి కేసు నమోదు చేసి దాఖలు చేయడంతో కోర్టులో 14 మంది సాక్షులను విచారించగా భారత శిక్ష స్మృతి సెక్షన్ 366(ఏ) ప్రకారం ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.10 వేలు జరినమాతో 305 ప్రకారం పోక్స్ సెక్షన్ ఆరు ప్రకారం 10 సంవత్సరములు జైలు శిక్ష, రూ.10వేల జరిమానా , రూ.30 వేలు జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మీ నిర్వహించారు. ప్రస్తుతం ఇల్లందు డిఎస్పి వి.రమణమూర్తి, టేకులపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి ఈ కేసును పర్యవేక్షించడంతో కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం.హరిగోపాల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఆళ్లపల్లి నుండి జి.నాగేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ సహకరించారని ఎస్ఐ రదీష్ అన్నారు.

## మండలంలో పర్యటించిన ప్రభుత్వ విఫ్ రేగా

*పినపాక ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు శుక్రవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు యటాగిరి చెన్నకేశవులు తండ్రి ఆంజనేయులు ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యి చికిత్స పొందుతుండగా ఆంజనేయులను కలిసి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముద్దులగూడెం గ్రామానికి చెందిన దడిగల కళ్యాణ్ నిరోషా నూతన దంపతుల వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించారు. పొట్లపల్లి గ్రామానికి చెందిన సోలం నాగేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నా విషయం తెలుసుకొని నాగేశ్వరావుని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.25వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రస్టు తరపున ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అని ఆయన అన్నారు. సీతంపేట గ్రామానికి చెందిన తోకల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో మృతుడి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ, జడ్పిటిసి దాట్ల సుభద్రదేవి వాసుబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, పిఎసిఎస్ అధ్యక్ష ఉపాధ్యక్షులురవి వర్మ, బత్తుల వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పగడాల సతీష్‌రెడ్డి, పోలిశెట్టి సత్తిబాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, కొండేరు రాము, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్,విద్యుత్ అధికారులూ నిర్లక్ష్యం వీడండి

## -ప్రమాదపుటంచుల్లో భవననిర్మాణాలు -ఇరువురు విద్యుత్ఘాతంతో మృతిచెందినా తీరుమారని వైనం

మధిర,మే5ప్రభాతవార్త

మధిర పట్టణంలో కొనసాగుతున్న భవనాల నిర్మాణాలకు సంబంధించి కనీసనిబంధనలు పాటించకుండా భవననిర్మానాలకు అనుమతులు ఇవ్వడంపై ప్రజలనుండి తీవ్ర విమర్శలు వెల్లడవుతున్నాయి. ఇటీవలి కొద్దిరోజుల కాలంలో మధిర పట్టణంలోని ప్రధాన వీధులో ఇరువురు విద్యుత్‌షాక్‌తో దుర్మరణం పాలై రెండు కుటుంబాల్లో విషాదాన్ని, తీర్చలేని దుఃఖాన్ని నింపిన సంఘటనలతో కూడా అటు మున్సిపాలిటీ యంత్రాంగం కాని ఇటు విద్యుత్‌శాఖ అధికారులు కాని కనీసం ఈసంఘటనలపై విచారణ చేయకపోగా, ప్రమాదాలకు కారణంగా మారిన విద్యుత్‌లైన్ల మార్పు విషయంలో కూడా చర్యలు చేపట్టకపోవడం నిర్లక్ష్యఅలసత్వధోరణిని వెల్లడిస్తోందని చెప్పవచ్చు. భవన నిర్మాణాలకు సంబందించి మున్సిపల్ చట్టపరిధిలోని నిబంధనలకు సంబందించి ఎటువంటి పరిశీలన,పర్యవేక్షణలు లేకుండా కొత్తగా నిర్మాణాలు చేపడుతున్నా కేవలం అనుమతులు ఇవ్వడం వరకే మాపని అన్న చందంగా, మున్సిపల్ యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరు తీవ్రవిమర్శలకు తావిస్తోంది. ఇదిలా ఉండగా





విద్యుత్‌శాఖ గృహావసరాలకు, మిల్లులు, ఇతరత్రావిద్యుత్‌యంత్రాలతో నడిచే దుకాణాలకు సంబందించి విద్యుత్‌సరఫరాకు గాను వేసిన విద్యుత్‌లైన్లు పట్టణంలోని ప్రధానవ్యాపాం కూడళ్ళతో పాటు పలు ప్రాంతాల్లో ప్రమాదఘంటికలకు నెలవుగా మారినప్పటికీ ప్రమాదాలు జరిగే అవకాశం లేకుండా వాటికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన బాద్యతలను విస్మరించడం నిర్లక్ష్యపనితీరుకు నిదర్శనంగా మారింది. త్రీఫేస్ విద్యుత్‌లైన్‌లు ఉన్న ప్రాంతాలలో కనీసం దూరం వరకు విద్యుత్ ఇండక్షన్(షాక్) కొనసాగుతుందన్న కనీస హెచ్చరికలు కూడా భవనాల యాజమాన్యాలకు చేయకపోవడంతో ఇష్టారీతిన బహుళఅంతస్తుల భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇటీవలి ఒక యువకుడు విద్యుత్ ఇండక్షన్‌కు గురై మృత్యువాతపడగా, ఆదే వీధిలో ఉన్న ప్రముఖ వ్యాపారి కూడా ఇదేరీతిలో మరణించడం జరిగినా స్పందనలేకపోవడం ప్రజలప్రాణాల పట్ల ఎంత నిర్లక్ష్యపుధోరణి కొనసాగుతోందో ఈసంఘటనలే ఉదాహరణ.

***ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపట్టాలి : బెజవాడరవిబాబు(సిపిఐ జిల్లానాయకుడు)***



విద్యుత్, మున్సిపల్ శాఖల సమన్వయ పర్యవేక్షణా లోపాలతో జరుగుతున్న విద్యుత్ఘాత ప్రమాదాలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తక్షణమే భవిష్యత్‌లో ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపట్టాలి. భవిష్యత్‌లో విద్యుత్ ప్రమాదాలు జరిగితే తీవ్రపరిణామాలుంటాయి.




## రైతులు ధాన్యంకొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: లింగాల



మధిర,మే5ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం రైతుల పంటలను కొనుగోలు చేసేందుకు గాను ఏర్పాటుచేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాలను సద్వినియోగంచేసుకోవాలని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ కోరారు. శుక్రవారం మధిర మండల కేంద్రంలోని వ్యవసాయమార్కెట్‌యార్డ్ రైతువేధిక ఆవరణలో మధిర సొసైటీ ఛైర్మన్ బిక్కికృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతాంగాన్ని అదుకునేందుకు ఈకార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా గిట్టుబాటు ధరను కల్పించి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఈకొనుగోలు కేంద్రానలు ఏర్పాటుచేసిందన్నారు. ఈకార్యక్రమంలో ఎవో డిఎన్‌కె.శ్రీనివాసరావు,మాజీ ఎఎంసిఛైర్మన్ చిత్తారునాగేశ్వరరావు,నాయకులు కనుమూరివెంకటేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు,ఎస్ఎ ఖాదర్,కౌన్సిలర్ వైవి.అప్పారావు, కరివేదసుధాకర్‌లతో పాటు పలువురు ఉన్నారు.

## విధుల్లో చేరిన ఎంపిడివో



మధిర,మే5ప్రభాతవార్త

మధిర మండలపరిషత్‌అభివృద్ధిఅధికారిగా షేక్ సిలార్‌సాహేబ్ శుక్రవారం విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన కుడుముల విజయభాస్కర్‌రెడ్డి కామేపల్లి మండలానికి బదిలీ అయ్యారు. విధుల్లో చేరిన, రిలీవ్ అయిన ఇరువురు అధికారులను ఎంపిపి మెండెంలలిత,కార్యాలయసిబ్బంది అభినందనలు తెలిపారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ ఆధ్వర్యంలో నాయకులు కొత్తగా చేరిన సిలార్‌సాహేబ్‌ను అభినందించారు. ఇంతకాలం తనకు అన్ని విధాలుగా విధుల్లో తోడ్పాటునందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యాలయసిబ్బందికి ప్రజలకు రిలీవ్ అయిన ఎంపిడివో కృతజ్ఞతలు తెలిపారు.

# అకాల వర్షం.. రైతుల పాలిట శాపం..

## దుర్భరంగా మారిన రైతు పరిస్థితి

తల్లాడ, మే 5, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే దశలో రైతు పరిస్థితి దుర్భరంగా తయారైంది. ఈ ఏడాది పంటలు ఆశాజనకంగా ఉండటంతో పాటు ధరలు కూడా రైతు ఆశించిన స్థాయిలో ఉండగా మాయదారి వర్షాలు రైతుల పాలిట శాపాలుగా మారాయి. ఖరీఫ్ పంటలు ఆశాజనకంగా ఉండి, ఈ ఏడాది రైతులు ఊహించిన దానికంటే పంట దిగుబడి గణనీయంగా ఉండటంతో రైతులు రబీ సీజన్లో వరి పంట వేయగా ఎకరాకు 40 బస్తాలకు పైగా దిగుమతి రాగా, కొందరు పంట కాటాలు వేసి మిల్లులకు తరలిస్తుండగా మరి కొందరు కాంటాలు వేయటం కోసం కొనుగోలు కేంద్రాలకు తరలిచంగా అకాల వర్షాలతో రైతు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. దీనికి తోడు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తలెత్తిన వివాదం రైతులపై ప్రభావం పడటంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పగా మిల్లర్లు వెనకడుగు వేస్తున్నారు. రబీలో పంట తరుగు వస్తుందని క్వింటాకు ఐదు నుంచి ఆరు కేజీలు తరగు తీస్తేనే కొనుగోలు చేస్తామని కొందరు మిల్లర్లు బహిరంగంగా ప్రకటించడంతో ఇటీవల ఆందోళన కూడా చేసిన నేపథ్యంలో వ్యాపారులు కూడా ముందు నుయ్యి, వెనుక గొయ్యి అన చందంగా అటు అధికారులకు, ఇటు రైతుల మధ్య నలిగిపోతున్నారు. ఏది ఏమైనా రైతు పండించిన పంట ఆశాజనకంగా ఉండటంతో పాటు గిట్టుబాటు ధర కూడా ఉందని సంబరపడుతున్న



అకాల వర్షం నిరాశ మిగిల్చినదనటంలో సందేహం లేదు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి





తల్లాడ, మే 5, ప్రభాతవార్త

విద్యుత్ ప్రమాదాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని టిఎస్ఎన్‌పిడిసిఎల్ ఎస్ఈ సురేందర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తల్లాడ ఏడి కార్యాలయ ఆవరణలో ఎడిఈ ఎస్‌కె. ఖాదర్‌బాబా అధ్యక్షతన విద్యుత్ శాఖ భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో విద్యుత్ వాడకంపై ప్రజలు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. కొందరు నిర్లక్ష్యంగా ఇంట్లో కొందరు జిఏ వైర్‌పై బట్టలు ఆరవేస్తున్నారని తద్వారా విద్యుత్ ప్రవహించి, మృత్యువాతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బట్టలు ఆరవేసే సమయంలో ప్లాస్టిక్ తాడును ఉపయోగించుకోవాలని కోరారు. విద్యుత్ శాఖ సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్ మరమత్తులు చేసే సమయంలో స్వంతంగా ఎటువంటి మరమ్మత్తులు చేయవద్దని, ప్రతి లైన్‌మెన్ తప్పనిసరిగా ఇండెక్షన్ టెస్టర్లు, హెల్మెట్, ఎర్త్ రాడల్‌లు లైన్‌లో పనిచేస్తున్నప్పుడు విధిగా ధరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరికి ఎర్త్‌రాడ్‌లను, టెస్టర్లు, హెల్మెట్‌లను ఎస్ఈ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో విద్యుత్ ప్రమాద రహిత సబ్ డివిజన్‌గా కావాలని ప్రతిజ్ఞ చేయించారు. అనుకోకుండా ఏమైనా ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిఈ రాములు, ఎఈలు రాజేష్, సుందర్‌కుమార్, వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుడి తీరును నిలదీసిన ప్రజా సంఘాలు

**- శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడిన నాయకులు**

**- అర్హత లేని వారిని ఉపాధ్యాయులుగా చేర్చుకోవద్దు**



*చుంచుపల్లి, మే 5 - ప్రభాతవార్త:* మండలంలోని విద్యానగర్‌కాలనీలో శ్రీచైతన్య టెక్నో ప్రైవేట్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై ఆదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అసభ్య పదజాలంతో మెసేజ్‌లు పెడుతూ తనను బావా అని పిలవాలని వేదిస్తూ పాతికస ంవత్సరాల ఉన్న ఉపాధ్యాయుడు నిండు 14 ఏళ్లు కూడా లేని ఆరవ తరగతి బాలికలను వేదిస్తూ మనోవేదకు గురి చేస్తున్న ఉపాధ్యాయుడిపై తగిన చర్యలు తీసుకోవాలి. ఎవరికి చెప్పుకోలేక చివరికి అతని శాడిజం తట్టుకోలేక చివరకు తల్లిదండ్రులకు చెప్పుకున్న కథనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ, ఎన్ఎఫ్‌డబ్ల్యూ, మహిళా సమాఖ్య, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులు మంజుల అక్కడికి వెళ్లి ప్రిన్సిపాల్‌ని వివరాలు తెలుసుకున్నారు. అతన్ని తమ స్కూల్ నుంచి తీసివేసినట్లుగా అతనిపై పోక్సో కేసు పెట్టి ఎఫ్ఐఆర్ అయినట్లుగా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పిల్లలను చేర్చుకునేటప్పుడు ఉన్న ఉత్సాహం యాజమాన్యానికి పిల్లల భవిష్యత్తు తీరినచదిద్దడంపై ఉండటం లేదని అన్నారు. ఉపాధ్యాయుడికి కావాల్సిన బీఈడీ క్వాలిఫై లేని ఉపాధ్యాయులను తక్కువ జీతాలకు పెట్టుకొని సరైన విద్యను అందించగపోగా మ్యానర్స్ లేని ఉపాధ్యాయులను పెట్టుకొని పిల్లల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న స్కూళ్లపై, కాలేజీల లైసెన్సులు రద్దు చేయాలని, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కరీష రత్నకుమారి, మంజుల, వెంకటలక్ష్మీ, భాగ్యలక్ష్మీ, రామాటాకీస్ ధనలక్ష్మీలు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ మహోత్సవంలో పాల్గొన్న ఎడవల్లి

*లక్ష్మీదేవిపల్లి, మే 5 - ప్రభాతవార్త:*



మండలంలోని గడ్డిగుట్ట గ్రామ పంచాయతీలో ధ్వజస్తంభ మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాలొనగని పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు స్వాగతం పలికారు. ధ్వజస్తంభం అనేది హిందూ దేవాలయాల్లో ఒక భాగం అని ధ్వజస్తంభం చుట్టూ ప్రదక్షిణ చేసిన తర్వాత దైవదర్శనం చేసుకోవడం ఆచారమని అన్నారు. ధ్వజస్తంభం దగ్గరకొట్టే గంటను బలి అంటారని, ఒకపునపడు అడవిలో దారి తప్పిన బాటసారులకు ఎత్తున కనిపించే ధ్వజస్తంభ దీపాలే దారి చూపించేవని అనానరు. ఈ కార్యక్రమంలో ఆంతోటి పాల్, వేలేటి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వరరావు, చారీ, ధరావత్ రాంపాల్ సాధు, సక్రు సాధు, గడ్డిగుట్ట నరేష్, చందా సాధు, చిన్న, చందర్, రమేష్‌లు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి

**- ఆశాడేలో జిల్లా క్షయ నివారణ అధికారి జి.శ్రీనివాస్**

*చండ్రుగొండ, మే 5 - ప్రభాతవార్త:*



మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు క్షయవ్యాధి పై అవగాహన కల్పించాలని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ జి.శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ కనకం తనూజ అధ్యక్షతన జరిగిన ఆశాడేలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్లు గ్రామాల్లోనే ఉండి ప్రజలలో మమేకం అవుతారని, వారు ఖచ్చితంగా ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించాలని, టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల గురించి వివరించాలని అన్నారు. సరైన వయస్సులో వివాహం గురించి చెప్పాలన్నారు. అనంతరం డాక్టర్ తనూజ మాట్లాడుతూ... కేసీఆర్ కిట్, ఎంసీహెచ్ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ అప్‌డేట్ చేయాలని, పల్లె దవాఖాన హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు ఆయుష్మాన్ భారత్ గురించి వివరించాలని, ఇమ్యునైజేషన్, ఎన్‌సీడీ, కంటివెలుగు కార్యక్రమాలపై పురోగతిని అడిగి తెలుసుకున్నారు., ఈ కార్యక్రమంలో డీపీఎంవో వెంకటేశ్వరరావు, స్టాఫ్ నర్సు శంకరమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు ఇమాం, చంద్రకళ, ఎల్‌టీ కిరణ్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల నిరసనలో పాల్గొన్న తోట దేవీ ప్రసన్న

*కొత్తగూడెం టౌన్, మే 5 - ప్రభాతవార్త:* తెలంగాణ స్టేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు అధ్యక్షతన హైదరబాద్ నాంపల్లి క్రాస్‌రోడ్ దగ్గర నిరసన తెలిపిన మహిళా కాంగ్రెస్ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న పాల్గొన్నారు. బీజేపీ నేతలు గాంధీభవన్‌కి వచ్చి హనుమాన్ ఛాలీసా చదువాతామని, గాంధీభవన్‌ను ముట్టడిసానతమని తెలియజేయడం వల్ల మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బీజేపీ నేతలను బుదినద చెప్పే విధంగా ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కో ఆర్డినేటర్ నీలం పద్మ, అడ్మిన్ సుజాత, సదాలక్ష్మీలు పాల్గొన్నారు.

## కాపుకృష్ణకు ఘన సన్మానం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 5 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణను శుక్రవారం గౌతంఖని ఓపెన్‌కాస్ట్‌లో అధికారులు, కార్మికులు గజమాలతో సత్కరించి శాలువలతో సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రషభుత్వం మేడే సందర్భంగా రవీంద్రభారతిలో శ్రమశక్తి అవార్డు అందుకున్న కాపు కృష్ణను అభినందించారు. ఈ అవార్డు అందుకోవడం తమకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కాపుకృష్ణ కోవిడ్ సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, వారిని గుర్తించి శ్రమశక్తి అవార్డు అందజేయడం కొత్తగూడెం ఏరియాకు గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, మేనేజర్ మురళి, నాగేశ్వరరావు, వీరన్న, మధుసూధన్, జీఎం కమిటీ మెంబర్ జోసెఫ్, సెంట్రల్ కమిటీ మెంబర్ మురాద్, సదానందం, నాగమోహన్, గణేష్, నక్కా శ్రీను, శివరామకృష్ణ, మందా రవికుమార్, గౌస్, సత్యనారాయణ, యాకూబ్‌పాషా, డేగల నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఉచిత మంచినీటి పంపిణీ కోసం నాలుగు ట్యాంకర్లు ఏర్పాటు

*కొత్తగూడెం టౌన్, మే 5 - ప్రభాతవార్త:*



జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి పంపిణీ కోసం నాలుగు ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న కొత్తగూడెం, పాల్వంచ పట్టణ ప్రజలకు, పరిసర ప్రాంత ప్రజలకు అండగా ఉంటామని డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక శ్రీనగర్‌కాలనీ రోడ్‌నంబర్3 జనహిత వేదికగా గడల నరసింహారావు, జీవీఆర్ ప్రసాద్‌ల చేతుల మీదుగా ఈ ట్యాంకర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజర్ చంద్రగిరి అంజి, గుగులోత్ ప్రభాకర్, కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, బోడా హరినాయక్, జగడం కిరణ్, ఆరెల్లి శ్రీనివాస్, అర్షద్, బోడా వినోద్, నరేష్, పిట్టల సంపత్ ప్రమోద్, ఇల్లంగి సాగర్, చింతపండు రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఉచిత మంచినీటి కోసం ఎవరైనా సరే 9000037676, 9504006999 నంబర్లకు సంప్రదించాలని వారు కోరారు.

## అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులు, తడిపొడి చెత్త నిర్వహణ పటిష్టంగా చేపట్టాలి

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 5 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో పారిశుధ్య పనులు, తడి, పొడి చెత్త నిర్వహన పటిష్టంగా చేపట్టాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని వార్డుల వారీగా చెత్త బుట్టలను అందించారు. మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, మెప్మా సిబ్బందికి పలు సూచనలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రతీ ఒక్క ఇంటికి తడి పొడి చెత్త బుట్టలు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, సత్యభామ, బండారి రుక్మాంగదర్, లక్ష్మణ్, మోరె రూప, పరమేష్, పల్లపు లక్ష్మణ్, వనచర్ల విమల, విజయలక్ష్మీ, అంబుల వేణు, భూక్యా శ్రీను, కంచర్ల జమలయ్య, బోయిన విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పొదేం వీరయ్యపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు.

**-మండల అధ్యక్షులు గురజాల గోపి**

*మణుగూరు రూరల్,మే 05 ప్రభాతవార్త:* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మణుగూరు మండల అద్యక్షులు గురజాల గోపి అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే వీరయ్యపై వత్తిడి తీసుకు వచ్చి పార్టీ కార్యాలయాలు ప్రారంభించారేతప్ప మరే ఉద్దేశం లేదన్నారు. కొంతమంది జీర్ణించుకోలేక కోవర్ట్ అనే పదాలు వాడుతూ సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మా గుండెల్లో ఎమ్మెల్యే వీరయ్య ఎప్పుడు ఉంటారని..ఆపద వస్తుందటే నాప్రాణం అడ్డు పెడతానన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఐదు నియోజకవర్గలో గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

# పట్టణానికి నిరంతరాయంగా కిన్నెరసాని మంచినీటి సరఫరా

**- నూతనంగా నిర్మించిన పంప్‌హౌస్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే వనమా**



లక్ష్మీదేవిపల్లి, మే 5 - ప్రభాతవార్త:

కొత్తగూడెం పట్టణానికి నేటి నుంచే నిరంతరాయంగా కిన్నెరసాని మంచినీటిని సరఫరా చేయాలనిఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని రేగళ్ల కాల్వ తండాలో రూ.45 కోట్లతో నూతనంగా నిర్మించిన పంప్‌హౌస్‌ను పరిశీలించారు. పంప్‌హౌస్‌ను కొత్తగూడెం పట్టణానికి నీటిని తరలింపును దగ్గరుండి పర్యవేక్షించారు. వేసవిలో పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్‌యాదవ్, కమిషనర్ రఘు, లక్ష్మీదేవిపల్లి ఎంపీపీ భూక్యా సోనా, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, రుక్మాంగదర్ బండారి, బండి నరసింహా, అంబుల వేణు, భూక్యా శ్రీను, బాలిశెట్టి సత్యభామ, కూరపాటి విజయలక్ష్మి, వనచర్ల విమల, మోరె రూప, కో ఆప్షన్ మెంబర్లు దూడల బుచ్చయ్య, కనుకుంట్ల పార్వతి, దుంపల అనురాధ, టీవీపీఓ ప్రభాకర్, మేనేజర్ సత్యనారాయణ, ఏఈలు రాము, సాహితి తదితరులు పాల్గొన్నారు.




## మాయావతి తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయండి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

సుజాతనగర్, మే 5 - ప్రభాతవార్త:



ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం మాయావతి బెహెన్ తెలంగాణ భరోసా సభకు విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏరానరపటుతో పేద వర్గాలకు చెందని ప్రజల బతుకులు ఎపునపడైనా బాగుపడతాయని అనుకుంటే పరాయి పాలనలో కంటే దారుణంగా పేదలు పేదరికంలోకి నెట్టి వేయబడ్డారన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు తమ ఆస్తులను పెంచుకుంటూ రాష్ట్ర బడ్జెట్‌లో 50 శాతం ఉన్న బీసీలకు కేవలం 3 శాతం నిధులు, కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గుండేటి ఆదినారాయణ, వంశీ, మురిపిటి నరేష్, గార్ల ఉపేందర్, దుర్గారావు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రికి వీల్‌చైర్, కూలర్ వితరణ

పాల్వంచ, మే 5 - ప్రభాతవార్త:



పాల్వంచలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వీల్‌చైర్ లేక పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారని ఆస్పత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సోమరాజు దొర తెలపడంతో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు స్పందించారు. ఓపీకి వచ్చే పేషెంట్ల కోసం కూలర్‌తో పాటు రోగుల కోసం వీల్‌చైర్లను చాంబర్‌ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్, నారాయణ ఎలక్ట్రికల్ షాపు అధినేత మనోజ్‌కుమార్, స్వీట్ మ్యాజిక్ అధినేత కాటబత్తుని దుర్గ, కంచర్ల కిషోర్, ప్రత్యూషల సహకారంతో వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దొర, డాక్టర్ సురేష్ పాడ్య, చలువాది రాజ్యలక్ష్మి, గూడెపు శ్రీనివాస్, మహంకాళి సాయి, దురానగ, కవిత, స్వాతి, నారాయణ, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పాల్వంచ, మే 5 - ప్రభాతవార్త:



పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నిరవదిక సమ్మె చేపట్టారు. పాల్వంచలో ఉన్న 36 పంచాయతీలకు గాను 30 పంచాయతీల కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కారోబార్స్, సిబ్బంది యూనియన్ సమ్మెలో మొదలు పెట్టారు. కారోబార్ నుంచి మినహాయించి ప్రత్యేక హోదాగుర్తింపు ఇవ్వాలని కోరారు. తమ సమస్యలు నెరవేరే వరుకు సమ్మె చేపడతఆమని, పాల్వంచ పంచాయతీల్లో ఉన్న కారోబార్ బిల్ కలెక్టర్లను మల్టీ పర్సన్ విధానం నుంచి మినహాయించి పంచాయతీ కార్యదర్శి అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి హోదాను కల్పించాలని కోరారు. టీజీకేఎస్‌యూ నాయకులు మద్దతు తెలిపారు.



## పెద్దమ్మగుడి కమిటీ డైరెక్టర్ కుమార్తె వివాహ వేడుకలో కొత్వాల

పాల్వంచ, మే 5 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలంలోని పెద్దమ్మగుడి దేవాలయం పాలకమండలి సభ్యులు, నాగారం గౌడ సంఘం నాయకుడు కాటారపు లక్ష్మీనారాయణ కుమార్తె వివాహం శుక్రవారం జరిగింది. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఈ వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కన్వీనర్ కిలారు నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి రామలింగం, డైరెక్టర్లు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బేతంశెట్టి విజయ్, బీఆర్ఎస్ నాయకులు సందు ప్రభాకర్, బలాజీ, మంగీలాల్ పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ ధర్మసోత్ చందర్ కుమారుని వివాహ రిసెప్షన్ పునుకుల గ్రామంలో జరిగింది. కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ గడ్డం సాయిబాబా, సందు ప్రభాకర్, బేతంశెట్టి విజయ్, అజ్మీరా జగదీష్, భరత్, ధర్మసోత్ సేవ్యా, కేటీపీఎస్ సొసైటీ నాయకులు నరసింహారావు, మహేందర్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## మానవ శ్రమకు విలువను చేకూర్చిన మహనీయుడు కార్ల్‌మార్క్స్

కొత్తగూడెం, మే 5 - ప్రభాతవార్త:



మానవుని శ్రమకు విలవను చేకూర్చిన మహనీయుడు కార్ల్‌మార్క్స్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మార్క్స్ 205వ జయంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్‌లో శుక్రవారం కూనంనేని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మానవ శ్రమకు విలువ లేని పరిస్థితుల్లో శ్రమైక జీవులకు పనిగంటలు, శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కారఙ్మక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని, ఈ వర్గంపోరే అంతిమ విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, రత్నకుమారి, కిస్టోఫర్, గోపికృష్ణ, నందెబోయిన రమేష్, వెంకటలక్ష్మి, పుట్టి భాగ్యలక్ష్మి, సీహెచ్ నాగయ్య, షమీమ్, బాజోజు రవి, చారీ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: రంగాకిరణ్

అన్నపురెడ్డిపల్లి, మే 5 - ప్రభాతవార్త:



ఆభయాంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్ ఓబీసీ కేవీ రంగాకిరణ్ అన్నారు. అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మామిళ్లపల్లి రమేష్ ఆయనకు స్వాగతం పలికి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో ప్రత్యేక పూజలు చరేశారు. అనంతరం ముత్యాలమ్మ తల్లిని దర్శించుకొని పూజలు చేరశారు. ఈ కార్యక్రమంలో భీమ్‌రెడ్డి సత్యనారాయణరెడ్డి, అన్నపురెడ్డిపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు బాల వెంకటరెడ్డి, చంద్రుగొండ మండల అధ్యక్షుడు భోగి కృష్ణ, చింతలచెర్వు శ్రీనివాసరావు, జల్లారపు శ్రీనివాస్, సాయి కిరణ్‌లు పాల్గొన్నారు.






# తునికాకు కార్మికులకు రూ.30కోట్లు విడుదల

## -రాష్ట్ర ముఖ్యమంత్రికి కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తునికాకు కార్మికులకు భద్రాచలం డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న బోసన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని సుమారు రూ.30కోట్లు తునికాకు కార్మికులకు అందనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. తునికాకు కార్మికులకు 2016 నుండి 2021వ సంవత్సరం వరకు భద్రాచలం డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్‌ను చెల్లించేందుకు నిధులు మంజూరు



చేసిందని ఈ నెల 10వ తేదీన రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతులమీదుగా దుమ్ముగూడెం మండలంలో తునికాకు కార్మికులకు బోనస్‌ను అందించనున్నట్లు ఆయన తెలిపారు. తునికాకు కార్మికులకు ఆర్థికంగా, అండగా నిలిచిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, ఇంద్రకరణ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడ రేగా కాంతారావుకు, నియోజకవర్గ బాధ్యుడు బాలసాని లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, జానిపాషా, అపకా వీర్రాజు, దామెర్ల శ్రీనివాస్, కొత్త మల్లేశ్వరరావు, గంగరాజు, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ భీమారాజు మాతృమూర్తికి నివాళులు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడె మండలం పర్ణశాల ఎంపీటీసీ తెల్లం భీమరాజుకు మాతృవియోగం సంబవించింది. ఎంపీటీసీ భీమరాజు మాతృమూర్తి అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, పలువురు నాయకులు గోవిందాపురం గ్రామం వెళ్ళి నివాళులు అర్పించారు. కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, అపకా వీర్రాజు, కణితి లక్ష్మణ్, దామెర్ల శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కల్లూరి,రేసు వారి ఇలవేల్పు పండుగ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కల్లూరి,రేసు వారి ఇలవేల్పు పగిడిద్దరాజును వెంకటాపురం మండలం ఎదురుగుట్టల గద్దెల నుండి వడ్డెలతో తోడ్కొని వచ్చి కొత్తపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఇలవేల్పు పండుగను శుక్రవారం నిర్వహించారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలతో ఆటపాటలతో కల్లూరి, రేసు ఇంటి పేర్ల వారు తమ తమ ఇంటిపేర్లతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు రేసు భద్రయ్య, లక్ష్మయ్య, జానకయ్య, ఆదినారాయణమూర్తి, రాంబాబు, కల్లూరి ప్రసాద్, తదితర పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా సభకు తరలిరండి ..

### -బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల నారాయణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మే 07వ తేదీన హైద్రాబాద్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ భరోసా సభకు భారీ ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల నారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని అనేక గ్రామాలలో తెలంగాణ భరోసా సభ వాల్‌పోస్టర్‌లు అంటిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పొడుతూరి రవీంద్రప్రసాద్, కనుకు సాగర్, తదితరులు పాల్గొన్నారు.



## అనుదీప్ గుంపునకు సీసీ రోడ్లు మంజూరు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని సుబ్బారావుపేట గ్రామంలో ఉన్న ఒక గుంపుకు 60 సంవత్సరాలుగా రహదారి లేక ఆ గుంపు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. దీంతో దుమ్ముగూడెం మండల అభివృద్ధి అధికారికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తూ ఆ గుంపు ప్రజల సౌకర్యార్థం రహదారి సౌకర్యం చూడాలని ఆదేశించడంతో దుమ్ముగూడెం మండల పరిషత్ అధికారులు ఆ గుంపు సమీపంలో ఉన్న రైతులతో మాట్లాడి స్థల సేకరణ చేసి రహదారిని నిర్మించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ తమ గుంపు సమస్యను పరిష్కరించడంతో ఆ గుంపు వాసులు ఆ గుంపు పేరును అనుదీప్‌గుంపుగా నామకరణం చేశారు. ఇదిలా ఉండగా ఇటీవల ఆ గుంపు సమస్యను పరిష్కారం చేసిన జిల్లా కలెక్టర్ ఆ గుంపులో రెండు సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.9.8లక్షలను మంజూరు చేశారు. దీంతో ఆ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు, మండల పరిషత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సరస్వతి శిశు మందిర్ నందు ఉచిత కంప్యూటర్, యోగా క్లాసులు ప్రారంభం

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల సరస్వతి శిశు మందిరం నందు శుక్రవారం నుండి ఈనెల 25వ తేదీ వరకు ఉచిత కంప్యూటర్, యోగా క్లాసులు ఉంటాయని ప్రిన్సిపాల్ గీత తెలిపారు.



భద్రాచలం మండలంలో ఉన్నటువంటి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ క్లాసులు సరస్వతి శిశు మందిర్ కేంద్రంగా ఎస్టు టెక్ హైదరాబాద్ వారి సౌజన్యంతో హైదరాబాద్ ఫ్యాకల్టీ పి.భావన ఆధ్వర్యంలో క్లాసులు జరుగుతాయని ప్రిన్సిపాల్ గీత తెలిపారు. వారి యొక్క చరవాణి నెంబర్ 9866030337కి ఫోన్ చేసి మాట్లాడవచ్చు అని అన్నారు. పూర్ణిమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం ..

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## నిరుద్యోగ యువ సంఘర్షణ సభను జయప్రదం చేయండి

### -ఎమ్మెల్యే పొదెం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో సమావేశంలో భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. ఎంతో మంది నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగ అవకాశాలను దక్కించుకొని తమ కుటుంబాలను బాగు చేసుకుందామని నిరుద్యోగ యువత ఎన్నో కలలను కన్నారని, కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ కలలను నిర్వహించడం చేసే విధంగా పేపర్ లీకేజీలకు పాల్పడటం సిగ్గుమాలిన చర్య అని, పేపర్ లీకేజ్ తర్వాత యువత అంతా కోచింగ్ సెంటర్‌లో వదిలి తమ స్వగృహాలకు వెళ్లి తమ చదువుల కోసం తల్లిదండ్రుల చేసిన అప్పులను తీర్చేందుకు కాయకష్టం చేస్తున్నారని, దీని కోసమేనా పోరాడి తెచ్చుకున్నది తెలంగాణని, నిరుద్యోగుల జీవితాలలో వెలుగు నింపేందుకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఈనెల 8వ తారీఖున జరగబోయే నిరుద్యోగ యువ గర్జనకు కాంగ్రెస్ శ్రేణులు, నిరుద్యోగ యువత హాజరుకావాలని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ సభకు హాజరై నిరుద్యోగుల కొరకు నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటిస్తారని తెలియజేశారు. ఈ డిక్లరేషన్ ద్వారా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణం నిరుద్యోగులకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు కల్పిస్తామని, జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నిరుద్యోగ యువత ఈనెల 8న జరగబోయే నిరుద్యోగ యువ గర్జనకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పత్రిక ముఖంగా పిలుపునిచ్చారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, నల్లపు దుర్గాప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల తిరుపతయ్య, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు రాసముల్ల రాము, గోడిసెల రామనాథం, చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, జయ, నాగమణి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌డీఎంఆర్‌సీ నియామకపత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే వీరయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇటీవల శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య సిఫార్సు మేరకు ఏఐసీసీ నుంచి నియామక పత్రం అందినటువంటి భద్రాచలం నియోజకవర్గం ఎల్‌డిఎంఆర్‌సి భద్రాచలం నియోజకవర్గ కమిటీ కో ఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్‌కి నియామక పత్రాన్ని భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య అందించారు.

# ఉద్యోగ నియామకాలలో సత్తా చాటిన "ప్రియదర్శిని" విద్యార్థినులు

**ఖమ్మం విద్యావిభాగం, మే 5, ప్రభాతవార్త:** ఉద్యోగ నియామకాలలో ప్రియదర్శిని మహిళల కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్మనన డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ నవీన్ బాబు మాట్లాడుతూ అన్స్రెకల్, ఇన్మోవిడు హైదరాబాద్ వారిచే జరిగిన నియామకాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం నుండి మొత్తం నలుగురు విద్యార్థినులు రూ.4 లక్షల వేతనంతో ఇన్మోవిడుకు ఒకరు రూ. 6 లక్షల వార్షిక వేతనంతో అన్స్రెకల్‌లో ఎంపిక చేయబడ్డారని తెలిపారు. విద్యార్థినులు తమ కళాశాల నుంచి ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాక్షిస్తూ ఈ సందర్భంగా వారికి



అభినందనలు తెలియజేశారు. కళాశాలలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలు విద్యార్థునులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ డా. బి. గోపాల్ మాట్లాడుతూ విద్యార్థునులు శిక్షణా కార్యక్రమాలను ప్రోత్సహించడంతో పాటు వారికి నాణ్యమైన విద్యను కల్పించడం మా కళాశాల యొక్క ధ్యేయమని తెలిపారు. కళాశాల హెచ్‌డిలు, అధ్యాపకులు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# 7న ఖమ్మంలో మెగా వైద్య శిబిరం

**కాళ్లలో నరాలకు చెందిన వేరికోస్ వెయిన్స్ చికిత్స**

**విలేకరుల సమావేశంలో మేవెన్ మెడికల్ సెంటర్ వైద్యులు మదన్ మోహన్**




**ఖమ్మం విద్యావిభాగం, మే 5, ప్రభాతవార్త:** ఈనెల 7న ఖమ్మంలోని శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు హైదరాబాదుకు చెందిన మేవేన్ మెడికల్ సెంటర్ వైద్యులు డాక్టర్ మదన్ మహన్ అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ మదన్ మోహన్, మార్కెటింగ్ మేనేజర్‌లు రవి, ఎన్.కుమార్‌లు మాట్లాడుతూ కాళ్లలో నరాల బలహీనత, అదే విధంగా ఫైల్స్, ఫిషర్స్,ఫిస్టులాకు అడ్వాన్స్ లేజర్ చికిత్స ఓపి సేవలను అందింస్తున్నట్లు తెలిపారు. దురద, వెంట వెంటనే మోషన్‌కు వెళ్లడం, పూర్తిగా ఒకేసారి రాకపోవడం, మల విసర్జన సమయంలో ప్రేగు లోపల మాసం లాగ అడ్డంగా ఉన్నట్లు అనిపించడం, నొప్పిలేకుండా రక్తం చుక్కల్లా పడటం, కాళ్లల్లో వాపు, మంట, కాళ్లపై నరాలు ఉబ్బడం, కాళ్లలో నొప్పి, కాళ్లలో రంగు మారటం, పుండ్లు ఏర్పటడం, కాళ్లు బరువెక్కడం, దురదతదితర అంశాలకు చెందిన నామమాత్రపు ఓపీ ఫీజులతో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్యాంపులో ప్రముఖ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ మేవెన్, మెడికల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బాలాజి పటేల్ కోల, ఫైల్స్, ఫిషర్స్,ఫిస్టులా సేవలకోసం ప్రముఖ సీనియర్ సర్జన్ డాక్టర్ సంజీవ్ సింగ్ యాదవ్, ఇతర ప్రముఖ వైద్యులు వస్తున్నారని తెలిపారు. మేవెల్ మెడికల్ సెంటర్‌లో గత 12 సంవత్సరాలుగా సేవలందిస్తున్నామని, సుమార 10వేలకు పైగా వెరికోస్ వెయిన్స్ బాధితులకు చికిత్స అందించామని తెలిపారు. ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సధ్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బిజెపి నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త:** ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని ఖమ్మం బిజెపి జిల్లా నాయకులు, కార్యకర్తలు బిజెపి కార్యలయం నుంచి వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రప్రదీప్, బిజెపి సీనియర్ నాయకులు గెంటాల విద్యాసాగర్ మాట్లాడుతూ.. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో భాగంగా బజరంగ్దళ్ సంస్థను రద్దు చేస్తామని చెప్పాటం చాలా బాధకరమని, బజరంగ్దళ్ సంస్థ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే సంస్థ హనుమాన్ చాలీసా పారాయణం ద్వారా ప్రజల్లో దైవభక్తిని దేశభక్తిని నింపటం, శాంతిని నెలకొల్పే సంస్థ అయినటువంటి బజరంగ్దళ్‌ను రద్దు చేస్తాం అంటూ ఒక వర్గం ఓట్ల కోసం ప్రజల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ మత ఘర్షణలు చేయాలని చూస్తూ విచ్ఛిన్నకర శక్తులుగా కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం చాలా బాధాకరమని, దానికి నిరసనగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర



అధ్యక్షులు బండి సంజయ్ పిలుపుమేరకు అన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమాన్ చాలీసా చదివి వారికి బుద్ధి వచ్చే విధంగా చేయాలని కోరగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంకు వెళుతున్నటువంటి బిజెపి నాయకులను కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం అసాంఘీకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను దేశంలోని ప్రజలంతా గమనిస్తున్నారు. ఈ యొక్క కాంగ్రెస్ యొక్క ప్రజా వ్యతిరేక విధానాలకు చెక్కు పెట్టడం ఖాయమని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని దేశం మొత్తం మీద బొంద పెట్టడం ఖాయమని, ప్రజలందరూ మోడీకి బిజెపికి మద్దతుగా నిలుస్తూ భారతదేశ అభివృద్ధికి సంక్షేమానికి రక్షణలో ప్రజలందరూ భాగస్వా ములు అవుతున్నారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ శీలం పాపారావు, నున్న రవికుమార్, మంద సరస్వతి, చావా కిరణ్, పిల్లలమర్రి వెంకట్, జ్వాలా నరసింహారావు, తాజ్‌నోత్ భద్రం, దార్ల శంకర్, దాసరి శివ, నకిరికంటి వీరభద్రం, జంపా, ఆచంటి కోటేశ్వరరావు, సుగుణ, మృత్యుంజయ రావు, ప్రసాద్, గజ్జల శ్రీనివాస్, నలమాసి శ్రీనివాస్ ఉన్నారు.




# బాధ్యతలు చేపట్టిన వన్‌టౌన్ సీఐ

**కొత్తగూడెం క్రైం, మే 5 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం వన్‌టౌన్ సీఐగా ఎం.కరుణాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సీఐ కరుణాకర్ పాత పాల్వంచలోని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాన్ని అందించారు.

# సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా కేసీఆర్ పాలన

**- ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు**

**- రూ.40 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం**

**చంద్రుగొండ, మే 5 - ప్రభాతవార్త:** సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగిస్తున్నారని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటించి గ్రామాల్లో నిరఙ్మంచిన సీసీ రోడ్లు ప్రారంభించారు. తొలుత మద్దుకూరు గ్రామంలో రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలులో అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఫిర్యాదు చేశారు. వెంటనే కలెక్టర్ అనుదీప్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. బెండాలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే విలేఖరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో రూ.40 కోట్లు, చంద్రుగొండ మండలంలో రూ.1.45 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. త్వరలో పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో రేవతి, ఎంపీడీటీసీ దారా బాబు, ఎంఈవో సత్యనారాయణ, ఏఈ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.,

**- గ్రామ గ్రామన ఎమ్మెల్యేకు నిరసన సెగ**

మండలంలోని పలు అభివృదినద పనులు ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావుకు పలు గ్రామాల్లో నిరసన సెగ తగిలింది. దామరచర్ల, సీతాయిగూడెం, బాలికుంట తదితర గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యేను అడ్డుకొని ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లతో పాటు ప్రభుత్వ పథకాలు అందడం లేదని, ప్రతీసారి హామీలు ఇస్తున్నారే తప్ప అమలు కావడం లేదని ఎమ్మెల్యేను నిలదీశారు. ధాన్యం కొనుగోలులో అదికారులు, రైస్ మిల్లర్లు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మిల్లులకు తరలించి ధాన్యాన్ని సైతం నాణ్యత లేదని తిరిగి పంపుతామని రైతులను బెదిరిస్తున్నారని ఎమ్మెల్యే ఎదుట రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. చేస్తాం... ఇస్తాం... అన్ని పనులు అవుతాయంటూ ఎమ్మెల్యే పర్యటన కొనసాగించారు.






# 19వ రోజుకుచేరిన వీఓఏల సమ్మె




అశ్వాపురం,మే05,ప్రభాతవార్త.

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం వీఓఏలు చేస్తున్న సమ్మె గురువారం 19వ రోజుకు చేరింది. బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు నలగట్ల రఘు, భాగవతపు సతీష్‌యాదవ్, మణుగూరు మండల అధ్యక్షులు పీకా మల్లేష్ దీక్షాశిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం ప్రకటించారు. 19రోజులుగా వీఓఏలు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందనలేకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమ్మెలో సీఐటీయూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి సురకంటి అరుణ, వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు శ్రీలత, కార్యదర్శి రమాదేవి, కోశాధికారి సత్యవాణి, సుమలత, కవిత, గోవిందమ్మ, హైమావతి, డి`కవిత, స్వప్న, కల్పన, జ్యోతి, ధనమ్మ, అనంతలక్ష్మి, కళావతి, సైదమ్మ, పద్మ, ధనలక్ష్మి ,సుగుణ, ,ముత్తయ్య ,శ్రీనివాస్, నాగరాజు, స్వరూప, లత, కుమారి, సుజాత, భవాని, సమ్మక్క, సుహాసిని, కరుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

అశ్వాపురం,మే05,ప్రభాతవార్త.



మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91వ సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వవిద్యార్థులు పాఠశాల ఆవరణలో ప్రతిష్టించ తలపెట్టిన సరస్వతి విగ్రహానికి సర్పంచ్ కోడి కృష్ణవేణి భూమిపూజ చేశారు. సుమారు రెండులక్షల రూపాయల వ్యయంతో పాలరాతితో తయారుచేసిన ఐదు అడుగుల సరస్వతి విగ్రహాన్ని పూర్వవిద్యార్థుల సహాయ, సహకారాలతో ప్రతిష్ఠించనున్నారు. భూమి పూజలో ఉపసర్పంచ్ చావా వీరరాఘవులు, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు సర్గం బాలనర్సయ్య, కమటం వెంకన్న, ఎంపీటీసీ బేతం రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్‌సాగర్, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు

**-మహిళ మృతి**

మణుగూరు క్రైమ్,మే 05 ప్రభాతవార్త:



మణుగూరు ప్రధాన రహదారి హనుమాన్ టెంపుల్ వద్ద ఓ ప్రైవేట్ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న ఘటనలో మహిళ మృతి చెందింది. మణుగూరు పోలీసులు ఎస్సై పురుషోత్తం తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మణుగూరు పివీ కాలనీకి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి వెంకటరాములు తన భార్య సోమలక్ష్మితో కలిసి ద్విచక్రవాహనపై హనుమాన్ టెంపుల్ సమీపంలో రోడ్డు దాటుతున్న క్రమంలో కోదాడ నుంచి మణుగూరు అతివేగంగా వస్తున్న ప్రైవేట్ పెళ్లి బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో సోమ్మలక్ష్మి(60) అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన వెంకటరాములును స్థానికులు హస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్సై పురుషోత్తం ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి.. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## బిటిపిఎస్‌లో హెల్త్ క్యాంప్

మణుగూరు రూరల్,మే 05 ప్రభాతవార్త:

మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో యశోద హస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఆక్యుపేషనల్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించినట్లు చీఫ్ ఇంజనీర్ బిటిపిఎస్ బిచ్చన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమం కోసం జెన్‌కో యాజమాన్యం అధిక ప్రాదాన్యత ఇస్తుందన్నారు. ఈ క్యాంప్‌లో కెటిపిఎస్ వోఅండ్ఎం నుంచి రీడెవలప్‌మెంట్ ఉద్యోగులకు నిర్వహిస్తున్నామని, బిటిపిఎస్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. టి. శ్రీనివాసరావు, సూర్యనారాయణ, రామమోహన్, పార్వతి, మురళికృష్ణ, రమేష్ పాల్గొన్నారు.




## దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

**-ఎంఎస్‌పి,ఎమ్మార్పీఎస్,ఎంఎస్ఎఫ్ నాయకుల నిరసన**

మణుగూరు రూరల్,మే 05 ప్రభాతవార్త:




దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలంటూ మహాజన సోషలిస్టు పార్టీ మాన్య మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు నిరసన దీక్ష మణుగూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టారు. సీనియర్ నాయకులు కొండయ్య మాదిగ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసిఆర్ అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, లబ్ధిదారుల నుండి అక్రమంగా దోచుకున్న డబ్బును తిరిగి ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షలో కొమ్ము హుస్సేన్ మాదిగ ,నరసింహారావుమాదిగ, మహిళా జిల్లా నాయకురాలు చిట్యాల రజిత మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్‌దళ్ జోలికి వస్తే భస్మమైపోతారు

**-కాంగ్రెస్ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**-తారా ప్రసాద్,బిజేపి నాయకులు**

మణుగూరు రూరల్,మే 05 ప్రభాతవార్త:

ఓట్ల కోసం కాంగ్రెస్ కుటీల కుతంత్ర రాజకీయాలు మానుకోవాలని..

బజరంగ్‌దళ్ జోలికి వస్తే భస్మమైపోతారని దినిని తీవ్రంగా ఖండిస్తున్నామని తారా ప్రసాద్, బిజేపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మణుగూరు అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో వందమంది స్వాములతో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా బిజేపి నాయకులు హనుమాన్ భక్తులు ..మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పిఎఫ్ఐ ఉగ్రవాద సంస్థతో బజరంగదల్ పోల్చడమే కాకుండా బజరంగ్‌దళ్ సంస్థను రద్దు చేస్తామని చెప్పడం సరికాదన్నారు. హనుమాన్ భక్తుల, హిందూ వర్గాల మనోభావాలను తీవ్రంగా బాధిస్తున్న కారణంగా మణుగూరు హనుమాన్ టెంపుల్‌లో మాల ధరించి నిరసన తెలపడం జరిగిందన్నారు. భారతీయ జనతాపార్టీ లింగం పల్లి రమేష్, చిర్రా సరస్వతి, వెంకన్న, బ్రహ్మతేజ తదితరులు పాల్గొన్నారు.



## వెంకట్ సతీమణి పార్ధివదేహాన్ని సందర్శించి

# నివాళులర్పించిన విప్ రేగా,పార్టీల నాయకులు

మణుగూరు రూరల్,మే 05 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభాతవార్త ప్రతిక ఆర్‌సి రిపోర్టర్ పండిగ వెంకట్ సతీమణి వరలక్ష్మి (39) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున మరణించింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు ముత్యాలమ్మనగర్ వెంకట్ నివాసానికి వెళ్లి మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు : రిపోర్టర్ పిండిగ వెంకట్ సతీమణి మరణ వార్త తెలుసుకొని ముత్యాలమ్మనగర్ నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి ఘటించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు అయోధ్య: సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, నాయకులు మృతురాలు వరలక్ష్మి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సంతాపం తెలిపిన వారిలో మున్నా లక్ష్మీకుమారి, దుర్గ్యల సుధాకర్, అక్కి నరసింహారావు, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎక్కడి నుండో వచ్చి ఇక్కడ స్వార్ధ రాజకీయాలు నిర్వహిస్తే సహించం

## -అభివృద్ధి ప్రభుత్వానికి అందరు అండగా నిలవాలి-బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే హరిప్రియ





***కామేపల్లి, మే 5 ప్రభాతవార్త:***

కొంతమంది ఎక్కడి నుండో ఇక్కడికి వచ్చి స్వార్ధపూరిత రాజకీయాలకు తెర లేపుతూ కాకమ్మ కబుర్లు చెపితే ఇక్కడి ప్రజలు నమ్మరని



వారికి ఎన్నికల్లో తగిన బుద్ది చెప్తారని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హెచ్చరించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక రోల్‌మోడల్‌గా చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఓ విజన్‌తో పనిచేస్తున్నారన్నారు. కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు. ఎవ్వరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ప్రజల అండదండలు ఉన్నంతకాలం సీఎంను ఎవ్వరూ ఏం చేయలేరన్నారు. రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి రోల్‌మోడల్ అన్నారు. అభివృద్ధి ప్రభుత్వానికి అందరు అండగా నిలవాలని కోరారు. ఈ సమ్మేళనం లో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, ఎంపీపీ బానోతు సునీతరాందాస్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, సర్పంచ్‌లు జాటోత్ జాయ్ లూసీ, అజ్మీర రాందాస్‌నాయక్, జిల్లా పార్టీ నేత మూడు కృష్ణప్రసాద్‌నాయక్, సొసైటీ అధ్యక్షులు చిదంబరరావు, కొనకంచి శంకర్‌రావు, మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్‌రెడ్డి ,కాట్రాల రాంబాబు, కన్నమాల రాంబాబు, గండమాల చందర్‌రావు, గండమాల రమేష్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణులు, అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. శాలువా కప్పి సత్కరించి సేవలను కొనియాడారు. సమ్మేళనంతో ముచ్చర్ల గ్రామం గులాబీ మయమైంది.

# మారని మున్సిపాలిటీ తీరు



## - ప్రజలు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం శూన్యం

***మహబూబాబాద్, మే5, ప్రభాతవార్త***

గత కొన్నిరోజుల క్రితం పట్టణంలోని బుక్కబజార్‌లో ఉన్న మురికి కాలువతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లని ఫలితంలేకుండా అవుతుంది. ఎన్ని సార్లు చెప్పిన అధికారులు మారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం ప్రజలు మురికి కాలువ దుర్వాసనతో నానా అవస్థలు పడుతూ అనేక రోగాలబారిన పడుతున్నామన్నారు. రైల్వేస్టేషన్‌కు ఎదురుగా ఉన్న కాలువలో ఇటీవల మున్సిపల్ సిబ్బంది వచ్చి తూతూ మంత్రంగా పనులు చేసి అవి పూర్తిచేయకుండానే వెళ్లిపోయారని ప్రజలు అంటున్నారు. కాలువనిండా పెరుకపోయిన చెత్తచెదారంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి ఇళ్లలోకి వస్తున్నాయని తద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అంటున్నారు. అదేవిధంగా బుక్కబజార్‌లో కూడా కాలువల పరిస్థితి ఇదేతీరు. ఇళ్లపక్కన ఉన్న ఖాళీ



స్థలాల్లో చెత్తచెదారం పెరుకపోయి కుళ్లిపోయిన వాసనతో వ్యాపారస్థులు, ప్రయాణికులు, వినియోగదారులు దుర్వాసన భరించలేకపోతున్నామన్నారు. మున్సిపాలిటి శానిటైజర్ ఇన్‌స్పెక్టర్‌కు ఎన్నిసార్లు ఫోన్‌లు చేసినా కనీసం ఫోన్‌కూడా ఎత్తకపోవడం శోచనీయం అన్నారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన అధికారులే ఇలా ఫోన్‌లు ఎత్తకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. దాదాపు మూడు నెలలు కావోస్తున్నా ఒక్కసారి కూడా శానిటైజింగ్ చేయలేదని, కనీసం బ్లీచింగ్‌ఫౌడర్ కూడా చల్లలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గత కొన్ని నెలల నుండి కాలువల్లో పెరుకపోయిన చెత్తను కూడా శుభ్రం చేయడంలేదని ఇటీవల కురిసన వార్షానికి కాలువలు చెత్తతో పెరుకపోయి నీరు బయటకు వెళ్లకుండా పై నుండి రోడ్డుపైకి వస్తున్నాయని దీంతో కాలినడకన వెళ్లేవారికి కూడా చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని ఇంతా జరుగుతున్నా మున్సిపల్ అధికారులు నిమ్మకునిరెత్తనట్లు వ్యవహరించడం ఏంటని ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. ఒకవైపు రాష్ట్రప్రభుత్వం మున్సిపాలిటికి వేలకోట్లు కేటాయించి అభివృద్ధి పథంలో తీసుకెళ్తుంటే క్రిందిస్థాయి అధికారులు మాత్రం అదెమిపట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. అభివృద్ధి నిధులను పక్కదారి పట్టిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక్క బుక్కబజార్ కాకుండా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇదే తతంగం ఉందని వారు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ శానిటైజర్ ఇన్‌స్పెక్టర్ రాజకీయ నాయకుల బజార్‌లో, అధికారుల బజార్‌లో మాత్రమే శుభ్రం చేయిస్తూ సామాన్యుల వీదిలో కనీసం పట్టించుకున్న పాపనపోలేదని వారు విమర్శిస్తున్నారు. దీనంతటికి కారణం అధికారులే అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఏదిఏమైనా ఇప్పటికైనా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

------

# వినియోగదారులే దేవుళ్ళు: జిల్లా కలెక్టర్




***మహబూబాబాద్, మే5, ప్రభాతవార్త***

విద్యుత్‌సంస్థ విజయవంతంగా ముందుకు వెళ్తుందంటే వినియోగదారులే కారణమని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విద్యుత్‌వారోత్సవాల్లో మాట్లాడుతూ.. వినియోగదారులు సంతృప్తిక రమైన సేవలందిస్తేనే సంస్థకు లాభాలు చేకూరుత ాయన్నారు. తెలంగాణ రాకముందు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొనేవారమని రాష్ట్రం సాదించుకున్న తర్వాత నాణ్యమైన విద్యుత్ పొందుతున్నామన్నారు. సబ్‌స్టేషన్‌ల నిర్మాణాలు పెరిగాయని, సిబ్బంది కొరతకూడా లేదని ఉత్పత్తిని పెంచుకోవడంతో డిమాండ్‌కు చేరుకోగలిగామన్నారు. జిల్లాలో 2లక్షల కనెక్షన్‌లు ఉండగా ఒక లక్ష వ్యవసాయ కనెక్షన్‌లు ఉన్నాయన్నారు. విద్యుత్ భద్రతపై సరైన అవగాహన లేకనే 2022లో 38మందిని కోల్పోయామన్నారు. 50శాతం ఎస్సి,ఎస్టి జనాభా ఉన్న జిల్లాలో 33గ్రామాలను దత్తత తీసుకొని అవగాహన పరుచడం అభినందనీయం అన్నారు. విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వడంలో 95శాతం కులధృవీకరణ పత్రాలు ఉన్నాయని మిగతా వారికి కూడా ధృవీకరణ పత్రాలు జారీచేసుందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలలో విద్యుత్ అధికారుల సమాచారం తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం లైన్‌మెన్‌లకు విద్యుత్ భద్రత వస్తువులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్, డిఈ విజయ్, సునితదేవి, మధుసూదన్, ఎఈలు విద్యుత్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూముల్లో బెల్లంబస్తాలు

***మహబూబాబాద్ రూరల్, మే5, ప్రభాతవార్త***

కొంతమంది అక్రమ బెల్లం వ్యాపారులు ఖమ్మం జిల్లా ప్రాంతం నుండి మరిపెడ మీదుగా నిత్యం బెల్లం రవాణ అధికారుల కండ్లు కప్పి అర్ధరాత్రి ఇలాంటి ఘతకానికి పాల్పడుతుంటారు. శుక్రవారం తెల్లవారుజామున మధాపురం గ్రామశివారు ప్రాంత తండాల శివారులోని వ్యవసాయ భూమిలో కొంతమంది బెల్లం అక్రమదారులు సుమారు 10బస్తాల బెల్లంతో ఒకబస్తా పటికను పడేసి పోయినట్లు స్థానికులు తెలిపారు.




# కార్యదర్శులను రెగ్యులర్ చేసేంతవరకు అండగా ఉంటాం



***కామేపల్లి, మే 5 ప్రభాతవార్త:***

కామేపల్లి మండల కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు వారం రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనుయాదవ్ వారి దీక్షలో పాల్గొని శుక్రవారం సంఘీభావంను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనుయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల కష్టాలు వర్ణనాతీతం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను అన్ని రకాలుగా వినియోగించుకొని నాలుగేళ్ళు పూర్తి అయినా కూడా వారిని రెగ్యులర్ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. కార్యదర్శులను రెగ్యులర్ చేసి వారికి పూర్తి ఉద్యోగ భద్రత కల్పించాలని, లేనియెడల ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# 5రోజుల వ్యవధిలో గుండెపోటుతో అన్నా, తమ్ముడు మృతి

***కామేపల్లి, మే 5 ప్రభాతవార్త:***



ఒకే కుటుంబంలో అన్న దమ్ములు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు బాధిత కుటుంబీకులు, గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.... జర్పుల బాసు (41), జర్పుల రవి (38) 5రోజుల వ్యవధిలో ఇరువురు చనిపోవడంతో బాధిత కుటుంబ సభ్యుల్లో విషాదం నెలకొన్నది. ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్తులు శుక్రవారం కోరారు.

# ఈజీఎస్‌లో పనులు చేసిన కూలీలకు వారాల తరబడి డబ్బులు చెల్లించడం లేదు....

## ఈజీఎస్ ఆఫీసులను ముట్టడిస్తాం...



***కామేపల్లి, మే 5 ప్రభాతవార్త :***

కామేపల్లి మండలం పొన్నెకల్ కరియధ కుంటలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలీలకు డబ్బులు 10వారాలు



చెల్లించకపోవడంతో వారు నానా అవస్థలు పడుతున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శుక్రవారం ఆరోపించారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి సంబంధిత కూలీలకు, ఎకౌంట్‌లో నగదు పడే విధంగా కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మండల పరిధిలోని ఇతర గ్రామాలలో కూడా ఈజీఎస్ పనులు చేసిన కూలీలకు డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించని యెడల సంబంధిత కూలీలతో ఎంపీడీవో ఆఫీస్, ఈజీఎస్ ఆఫీస్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# ధ్వజస్తంభ ప్రతిష్ట పత్రిక ఆవిష్కరించిన విజయమారుతీశర్మ



**దమ్మపేట రూరల్ ,మే 5 ప్రభాతవార్త :**
స్థానిక పట్టణకేంద్రంలో యున్న 14వ శతాబ్దపు ఆళ్వార్లతో కూడియున్న రుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట ఆహ్వానపత్రిక ను ప్రముఖ వేదపండితులు, అంతర్జాతీయ,నంది అవార్డు గ్రహీత,పట్టణానికి చెందిన కామవరపు విజయమారుతీశర్మ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రెడ్డిరాజుల కాలంనాటి అతి పురాతనమైన వైష్టవ ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే మహత్‌సంకల్పం చేపట్టిన పసుమర్తి సత్యనారాయణ, పసుమర్తి వీరేశ్వరరావుల ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ వారిని అభినందించారు.హైందవ దేవాలయాలు క్రొత్తవి నిర్మించడం కన్నా పురాతన ఆలయాలను పునరుద్దరించడం కష్టమైన కార్యక్రమం ఐనప్పటికీ ,ఇట్టి సేవలు చేయడం ముందుతరాల వారికి మన హైందవ సాంప్రదాయాలు, సంస్కృతులను తెలియజేసే సంకల్పం దానిలో దాగిఉండటం విశేషంగా చెప్పవచ్చునన్నారు. శిధిలమైన ధ్వజస్తంభం ఆలయాలకు ఉండటం గ్రామాలకు, గ్రామస్థులకు ఎట్టిపరిస్థితుల్లో శ్రేష్టదాయకం కాదని భావించారు.అందుకే శిధిలమైన ధ్వజస్తంబాన్ని తక్షణమే తొలగించి అట్టి స్థానంలో నూతన ధ్వజ స్తంబాన్ని ఆగమశాస్త్ర పద్దతిలో వేదపండితులు శ్రీ త్రిదండి చినన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళాశాసనములతో, దైవజ్ఞరత్న శ్రీమాన్ గొడపర్తి సంపత్కుమార్ అప్పలాచార్య చే ప్రతిష్ట కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 29 నుండి 31 వరకు వివిధ మంత్రాలతో ,అభిషేకాలతో,ప్రాణప్రతిష్ట యంత్రాలతో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట జరుపనున్నట్లు ఆలయకమిటీ ఛైర్మన్ పసుమర్తి వీరేశ్వరరావు తెలిపారు. ధ్వజస్తంభ ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం కలదని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఆడపడుచులను ఆహ్వానించి వారిని సత్కరించడం హైందవ సాంప్రదాయంగా భావించాలని వేదపండితులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిన్నశెట్టి సత్యనారాయణ, శ్రీరాముల సత్యనారాయణ చారి, వేదపండితులు చామర్తి కపర్థికుమార్ శాస్త్రి, వివి కృష్ణమూర్తి శాస్త్రి, షేక్ నజీముల్లా, పసుమర్తి శ్రీనివాస్, దారా గోపి, దారా తాతారావు,తదితరులు పాల్గొన్నారు.




## మినీ మహానాడును జయప్రదం చేయండి

**దమ్మపేట, మే 5 ప్రభాతవార్త:**



ఈనెల 7వ తేదీ ఆదివారం సత్తుపల్లి మాధురి ఫంక్షన్ హాల్‌లో జరగబోయే మినీ మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. శుక్రవారం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సత్తుపల్లిలో జరిగే మినీ మహానాడు కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, నర్సిరెడ్డి, జిల్లా అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర తదితర నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. కావున దమ్మపేట మండలం నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు విరివిగా పాల్గొని మహానాడును జయప్రదం చేయాలని ఎండి వలీపాషా, గడ్డిపాటి సత్యం తదితరులు కోరారు.

## వేదాంతపురంలో కంటి వెలుగు కార్యక్రమం



**అశ్వారావుపేట రూరల్, మే 5 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ పంచాయతీలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని పంచాయతీ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 7న ఏకలవ్య గురుకుల ప్రవేశ పరీక్ష

**దమ్మపేట, మే 5 ప్రభాతవార్త:**
ఏకలవ్య ఆదర్శ గురుకులంలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులు ఈనెల 7వ తేదీన ప్రవేశ పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపాల్ బి జాను నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. దమ్మపేట బాలుర గిరిజన గురుకుల పాఠశాలలో ఉదయం 10.30నిమిషాల నుండి 12.30 వరకూ ప్రవేశ పరీక్ష ఉంటుందని మొత్తం 529 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## గ్రీన్ ఫీల్డ్ డంపింగ్ యార్డుతో ప్రజల అవస్థలు



**సత్తుపల్లి, మే 5, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వంచే నిర్మిస్తున్నటువంటి ఖమ్మం టూ దేవరపల్లి వైపుగా వెళ్లే గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు రహదారి పనుల కోసం వేంసూరు, లింగపాలెం సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు ప్రభావం మూలంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నట్లు ప్రజలు, పలు పార్టీల నాయకులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.సత్తుపల్లి నుంచి విజయవాడవైపుగా వెళ్లే ప్రధాన రహదారి కావడం వల్ల మండల కేంద్రమైన వేంసూరుకు సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇట్టి నిర్మాణ పనుల కోసం గుత్తేదారు ఇసుక, కంకర్, తదితర మెటీరియల్స్‌ను డంపింగ్ చేసి నిత్యం వాహనాల ద్వారా రవాణా చేస్తుండటం వల్ల దుమ్ము, దూలి వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని, ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉందని, తెలుగుదేశం పార్టీ నాయకులు బొంతు భాస్కర్‌రావు కోరుతున్నారు. ఈ డంపింగ్ యార్డు దగ్గరకు ప్రతి రోజు పెద్ద పెద్ద టిప్పర్ల ద్వారా ఇసుక, మట్టి, కంకర తదితర సామాగ్రిని తరలిస్తున్నారని, రోడ్డు పక్కనే ఈ డంపింగ్ యార్డు ఉండటం వల్ల పాదాచారులకు, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుందని దీని వల్ల భవిష్యత్‌లో ప్రమాదాలు కూడా జరిగే అవకాశం కూడా ఉ ందని, ముందు జాగ్రత్తగా ఈ రహదారి నిర్మాణాలు చేపట్టే గుత్తేదారు తుగు జాగ్రత్తలు తీసుకొని వాటర్ సర్వీసింగ్, నేమ్ బోర్డు, సెక్యూరిటీ సిబ్బందిని ఈ రహదారి వద్ద ఏర్పాటు చే యాలని దేశం నాయకులు బొంతు భాస్కర్‌రావు డిమాండ్ చేశారు.

## సరూర్‌నగర్ సభకు తరలిరండి

**గంగారం, మే 5, ప్రభాతవార్త**
రాష్ట్రంలో నిరుద్యోగుల కోసం టిపిసిసి ఆధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న పోరాటానికి మద్దతుగా 8న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహిస్తు న్న నిరుదో ్యగ నిరసన సభకు మండలంలోని నిరుద్యోగ యువకులు తరలిరావాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కోరారు. నిరుదో ్యగ నిరసన సభకు ఢిల్లీ నుండి ప్రియాంకగాంధీ తరలివస్తు న్నారని, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క నాయకత్వంలో సభకు

## హరిజనవాడ అంగన్‌వాడి కేంద్రానికి బేబీ చైర్స్ వితరణ



**కామేపల్లి, మే 5 ప్రభాతవార్త:**
కామేపల్లి హరిజనవాడ అంగన్వాడీ కేంద్రానికి గోపాలపురం కాలనీకి చెందిన మంచాల నాగేంద్రబాబు,వందన దంపతులు చిన్నపిల్లల సౌకర్యార్థం అవసరమైన కుర్చీలను శుక్రవారం వితరణగా అందజేశారు.అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ పిల్లల సౌకర్యార్థం కుర్చీలను వితరణగా అందించాలని విజ్ఞప్తి చేయగా స్పందించిన దంపతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కుమార్తె శాలిని పుట్టినరోజున కుర్చీలను కొనుగోలు చేసి అందజేశారు.ఐసీడీఎస్ కామేపల్లి సర్కిల్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, అంగన్వాడీ టీచర్ పి.ఉపేంద్రమ్మ చేతుల మీదుగా వాటిని పిల్లలకు అందజేశారు. అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలను వితరణగా అందించినందుకు ఆ దంపతులను తల్లులు, గర్భిణీలు, మహిళలు, గ్రామస్తులు అభినందించారు.వారి దాతృత్వాన్ని కొనియాడారు.ఆ దంపతులను ఆదర్శంగా తీసుకొని ఇతరులు కూడా ముందుకు వచ్చి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మెరుగైన సదుపాయాల కల్పనకు, అంగన్వాడీ కేంద్రం సమగ్ర అభివృద్ధికి చేయూతనివ్వాలని వారు కోరారు.కుర్చీలు అందించడంతో చిన్నారుల్లో ఆనందం వెల్లి విరిసింది.అంగన్వాడీ సేవలను తల్లులు, గర్భిణీలు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూపర్‌వైజర్ లలితమ్మ కోరారు.కుర్చీలను వితరణగా అందించిన దంపతుల దాతృత్వాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భిణీలు ఎల్లబత్తిని కళ్యాణి, ముప్పాల మానస,రామళ్ల రాణి,ఏనూటి రమాదేవి,ఏనూటి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## జెపిఎస్‌ల కోసం బిజెపి పోరాటం

**గూడూరు, మే 5, ప్రభాతవార్త**
జూనియర్ పంచాయతి కార్యదర్శుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు వారు చేపట్టిన సమ్మెకు మద్దతు నిలిచి బిజెపి వారి పక్షాన పోరాడుతుందని బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. గూడూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జూనియర్ పంచాయతి కార్యదర్శులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆయన స్థానిక ఆ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జెపిఎస్‌లకు తమ సంఘీభావం తెలిపారు.

## సత్తుపల్లిలో జరిగే మినీ మహానాడును జయప్రదం చేయండి




**అశ్వారావుపేట రూరల్, మే 5 ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా ఖమ్మం పార్లమెంటరీ పరిధిలో సత్తుపల్లిలో ఈనెల 7వ తేదీన జరుగు మినీ మహానాడును జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వరావు నాయకత్వంలో జరగబోతున్న మహానాడు కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముఖ్య అతిధిగా హాజరు కానున్నారని అన్నారు. కావున నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, అంకోలు వెంకటేశ్వరావు, ఉదయ్, సురేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా మారిన రహదారి

**-ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా..?**
**-ఎదురుగా వాహనం వస్తే ప్రమాదమే..**

కారేపల్లి, (ప్రభాతవార్త, మే 5

రహదారి నిర్మాణ దశలో పాటించాల్సిన నిబంధనలు తుంగలో తొక్క బ్రదంతో సరైన పద్ధతిలో రహదారి వేయకపోవడం నేడు సమీప గ్రామాల ప్రజలకు ప్రాణసంకటంగా మారిన వైనమిది. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇల్లందు-ఖమ్మం ప్రధాన రహదారి మార్గం ముత్యాలగూడెం క్రాస్‌రోడ్ నుండి ఎర్రబోడు రహదారి మార్గం వరకు బిటి నిర్మాణం పూర్తి చేసారు అయితే ముత్యాలగూడెం గ్రామ సమీపంలో చెరువుకట్టపై సరైన భద్రతాచర్యలు తీసుకోకపోవడం, కట్టను వెడల్పు చేయక దానిపైనే బిటి నిర్మాణం పూర్తి చేసారు. ఈ



మార్గంపై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం కట్టపై వేసిన బిటి రోడ్డు కుంగిపోవడంతో పాటు ఎదురుగా వాహనం వస్తే ఇటు కుంటలోకా లేక సాగు పొలాలలవైపా పడి పోయే ప్రమాదం ఉంది. ప్రతి నిత్యం ఈ మార్గంలో వందలాది ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాలు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటాయి రహదారి మార్గానికి భద్రతా చర్యలు తీసుకోవాలని పలుమార్లు విజ్ఞప్తులుచేసినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. రహదారి మార్గం విషయమై సర్పంచ్ భద్రమ్మ మాట్లాడుతూ చెరువుకట్టపై ఎదురెదురు వాహనాలు వస్తే ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల కాలంలో పలువురికి గాయాలు అయినట్లు కూడా తెలిపారు కుంట కట్ట వెడల్పు చేయడంతోపాటు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కాగా ఇటీవల ఈ రహదారికి సంబంధించి కోటి రూపాయల వ్యయంతో మరమ్మత్తులు చేపడితే రహదారి బాగుపడుతుందని అంచనా వేసినట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు ప్రమాదాలు జరిగినప్పుడు చర్యలు తీసుకోకుండా ముందస్తుగానే రహదారి మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాములునాయక్

వైరా, మే05,(ప్రభాతవార్త:

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వైరా మున్సిపాలిటీ, రూరల్, ఏన్కూరు మండలాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులను వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీఈ, రూరల్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌కు సంబంధించి 29 చెక్కులకు గాను రూ.29,03,364లు విలువ గల చెక్కులను సంబంధిత లబ్దిదారులకకు, ఏన్కూరు మండల పరిధిలోని 38 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులకు గాను రూ.38,04,408లు సంబంధిత లబ్దిదారులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా వైరా రూరల్‌కు సంబంధించిన 4 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులకు గాను రూ.1,05,500లు, వైరా మున్సిపాలిటీకి సంబంధించి 7 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులకు గాను రూ.2,69,500లు



అందజేయడం జరిగింది. అదేవిధంగా ఏన్కూరు మండల పరిధిలోని 5 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులకు గాను రూ.15500లు సంబంధిత లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా తహశీల్దార్ అరుణ, ఏన్కూరు తహశీల్దార్ షేక్ ఖాసిం, వైరా ఏఎంసి చైర్మన్ బిడికె.రత్నం, ఏన్కూరు పిఏసిఎస్ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మమ్మద్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, ఏన్కూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బానోతు సురేష్‌నాయక్, కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, సీనియర్ నాయకులు మచ్చా బుజ్జి, మహిళా విభాగం అధ్యక్షురాలు సక్కుబాయి, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, వాణిజ్య విభాగం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, గొర్లవాడ్డు లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం చైర్మన్ భూక్యా చందూలాల్, తడికమళ్ళ నాగేశ్వరరావు, భూక్యా లాలు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైరా మండల యువజన విభాగం అధ్యక్షులు జవ్వాజి నాగరాజు, యువజన విభాగం నాయకులు చల్లా సతీష్, కార్మిక విభాగం అధ్యక్షులు గంగదేవుల నరేష్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్యదేవర శ్రీధర్, మరికంటి శివ, ఏదునూరి శ్రీను, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, సంబంధిత లబ్దిదారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీషిరిడి సాయి మందిరం 28వ వార్షికోత్సవం

వైరా, మే05,(ప్రభాతవార్త:

వైరా పట్టణంలో సాయినగర్‌లో వేంచేసి ఉన్న శ్రీషిరిడి సాయిబాబా వారి మందిరం నందు శనివారం 28వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. బాబా వారు స్వయంగా 1995వ సంవత్సరంలో స్వయంగా స్థలం నిర్ణయం చేసిన చోట విగ్రహ ప్రతిష్ట జరిపి 25 సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా శనివారం ఉదయం 6గంటల నుండి 7గంటల వరకు బాబా వారికి పంచామృత స్నానాభిషేకం, నూతన వస్త్రాలంకరణ హారతి, 9గంటల నుండి 12 గంటలల వరకు బాబా వారి ఉత్సవిగ్రహమునకు వచ్చిన భక్తులచే పాలాభిషేకం, అష్టోత్తరం పూజలు జరిపించుచున్నారు. మధ్యాహ్నం 12.30 గంటల నుండి బాబా వారికి మధ్యాహ్నం హారతి అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. కావున భక్తులందరూ విధిగా పాల్గొని 25వ వార్షికోత్సవానికి జయప్రదం చేయాలని మంత్రి కమిటీ చైర్మన్ పొదపాటి నాగేశ్వరరావు, సెక్రటరీ రాయల నారాయణరావు, కోశాధికారి లగడపాటి బోసు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తులందరూ షిరిడి సాయినాథుని ఆశీస్సులు, కృపాకటాక్షం పొంది తరలించాల్సిందిగా కోరారు. పూజా కార్యక్రమాలను బ్రహ్మశ్రీ రంగుబట్ల ప్రసాద్‌శర్మ, తాటికొండల ఆదిత్యశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, మిద్దె సుబ్బారావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, తల్లపురెడినడ గోపాలకృష్ణారెడ్డి, చిట్యాల పుల్లయ్య ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా, మే05,(ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు, 5వ వార్డులో జరిగిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పాల్గొన్నారు. 12వ వార్డులో మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి శివ సోదరులు నిర్మించిన నూతన గృహప్రవేశంలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొనానరు. 5వ వార్డులో నేరేళ్ళ శ్రీనివాసరావు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, మాదినేని దుర్గాప్రసాద్, వనమా చిన్ని, నూకల వాసు,



హనుమకొండ రమేష్, మిట్టపల్లి నాగేశ్వరరావు, నల్గొండ నాని, మదుపల్లి కృష్ణ, బత్తుల లింగారావు, కారుకొండ బోసు, పోశం శ్యామ్, అనుములు సైదులు తదితరులు పాల్గొన్నారు.




## విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు

కారేపల్లి, (ప్రభాతవార్త, మే 5



సింగరేణి మండలం పోలంపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన సమ్మక్క-సారలమ్మ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, నేతలు పాల్గొన్నారు గిరిజన ఆరాధ్యదైవమైన సమ్మక్క-సారక్కలు చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. ప్రతి సంవత్సరం సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరుపుకునేందుకు స్థానికులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, గ్రామశాఖ అధ్యక్షులు జర్పుల దోని, సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూక్యా రాంకిషోర్‌నాయక్ గ్రామస్తులు దారావత్ రాంసింగ , రాగూర్, బాల, వెంకటాచారి, గణేష్, నవీన్, జతిన్, వీరు, గోప, నాను, రేణుక, విజయ, మీనా, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## మండల రైతుబంధు కన్వీనర్‌గా ఈసాల

కారేపల్లి, (ప్రభాతవార్త, మే 5



సింగరేణి మండల రైతుబంధు కన్వీనర్‌గా ఈసాల నాగేశ్వరరావును నియమిస్తూ కలెక్టర్ నుండి శుక్రవారం ఆదేశాలు జారీ అయినట్లు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పి ఉమాశంకర్ తెలిపారు. గతంలో మండల రైతుబంధు కన్వీనర్‌గా ఉన్న గుగులోతు శ్రీనునాయక్ ఇటీవల పొంగులేటి వర్గంలో చేరడంతో ఆ స్థానంలో ఈసాల నాగేశ్వరరావును నియమించినట్లు తెలుస్తోంది. గతంలో సింగరేణి సొసైటీ అధ్యక్షులుగా ఈసాల పనిచేసారు.

## కారల్‌మార్క్స్ జయంతి



కారేపల్లి, (ప్రభాతవార్త, మే 5

పెట్టుబడిదారి దోపిడి వ్యవస్థను రూపుమాపి సమ సమాజానికై పాటుపడ్డ సమాజ నిర్మాణ సిద్ధాంత పితామహుడు కారల్‌మార్క్స్ 205వ జయంతి శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో కారేపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి ముక్కా సీతారాములు, నరేంద్రలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక దేశాన్ని మరోదేశం, ఒక మనిషిని మరో మనిషి, ఒక జాతిని మరోజాతి దోపిడి నుండి కాపాడేందుకు ప్రజలందరికీ సమాన ప్రాతినిధ్యం కాపాడే క్రమంలో పరిష్కారం చూపిన సిద్ధాంత పితామహుడు కారల్‌మార్క్స్ అని కొనియాడారు. పెట్టుబడి దారి విధానానికి ప్రత్యామ్నాయం మార్క్సిజం అని దోపిడి రహిత సమాజం సాధించటమే బారత దేశ ప్రజలందరి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, ఆరెల్లి శ్రీరాములు, సారయ్య, కోటయ్య, రాయుడు, ప్రవీణ్, శ్రీను,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో హస్తకళ, చేనేత ఎంపోరియం



**సత్తుపల్లి, ప్రభాతవార్త:**
సత్తుపల్లి టీఎస్. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో హస్తకళ మరియు చేనేత ఎంపోరియం ప్రదర్శనను మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ శుక్రవారం ప్రారంభించారు. చైర్మన్ మహేష్ మాట్లాడుతూ హస్త కళలలో చేనేత వస్తువులు ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు విక్రయిస్తుండటంతో సరసమైన ధరలకు లభించే అవకాశం ఉందని, వృత్తి కళాకారులను మరియు చేనేత హస్త కళా ఉత్పత్తి దారులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. దివాళి స్పెషల్ క్రాఫ్ట్ బజార్ పేరుతో దేశంలో వివిధ ప్రాంతాలలో లభ్యమయే వస్తువులను ఒకే తీసుకొచ్చి ప్రదర్శిచడం, విక్రయించడం ఒక ప్రత్యేక కళ అని ఈ అవకాశాన్ని సత్తుపల్లి ప్రజలు సధ్వినియోగం చేసుకోవాలని మహేష్ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి, కౌన్సిలర్ షేక్. చాంద్‌పాషా, రాజ్ కుమార్, సతీష్, వీరేంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సండ్ర పెళ్లి రోజు వేడుకలు



**సత్తుపల్లి, మే 5, ప్రభాతవార్త:**
సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మరియు మహా లక్ష్మీ దంపతుల వివాహ మహోత్సవ వేడుకలను క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దంపతులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నూరేళ్లు జీవించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆకాక్షించారు. పట్టణంతో పాటు పలు గ్రామాలు సధాశివునిపాలెంలో సర్పంచ్, ఉప సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, షేక్ చాంద్‌పాషా, వీరపనేని రాధిక బాబి, అనీల్, రఘు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని వపణ్, నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

## కార్యదర్శుల పోస్టులను రెగ్యులర్ చేయాలి



**పెనుబల్లి, మే 5, ప్రభాతవార్త**
జూనియర్ పంచాయితీ కార్యదర్శుల పోస్టులను రెగ్యులర్ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 8 రోజులుగా పెనుబల్లి మండల కార్యాలయం ముందు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సిపిఐ నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేసి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొదిల భాస్కర్, పద్దం జోగయ్య, పుల్లయ్య, గిరిజన సంఘం నాయకులు సవలం మధు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ జంగ్ సైరన్ బహిరంగ సభను జయప్రదం చేయండి



**పెనుబల్లి, మే 5, ప్రభాతవార్త**
హైద్రాబాద్ ఎల్‌బి నగర్, సరూర్ నగర్ స్టేడియంలో ఈ నెల 8వ తేదీన ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిధిగా హాజరయ్యే నిరుద్యోగ జంగ్ సైరన్ బహిరంగ సభకు సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, నిరుద్యోగులంతా తరలివచ్చి జయప్రదం చేయాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ పిలుపునిచ్చారు. శుక్రవారం వియం. బంజర్‌లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు బుక్కా కృష్ణవేణి గృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు నిరుద్యోగులంతా తరలివచ్చి పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియూసి సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరి రావి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు బుక్కా కృష్ణవేణి, కంభంపాటి కాంతారావు, పసల ఏడుకొండలు, మోరుబోయిన ప్రసాద్ యాదవ్, బలుసుపాటి వెంకటేశ్వరరావు, వెల్లంపల్లి ఏడుకొండలు, షేక్ అర్ఫత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రేపు సత్తుపల్లిలో టిడిపి మినీ మహానాడు

### సభకు రానున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్, మాజీ మంత్రి దేవినేని

### బహిరంగ సభకు భారీగా తరలి రావాలి

**సత్తుపల్లి, మే 5, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవాలు స త్తుపల్లిలో 7వ తేదీన పెద్ద ఎత్తున మినీ మహానాడు సభను తెలుగుదేశం పార్టీ నేతలు నిర్వహించ తలపెట్టారు. ఎ మాధురి పంక్షన్ హాలులో నిర్వహించే ఈ మినీ మహా నాడు యొక్క వివరాలను సభకు వచ్చే ముఖ్య అతిధుల వివరాలు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి కూరపాటి వెంకటేశ్వరరావు, ఆ పార్టీ నేతలు వడ్డె విజయ్, గుత్త సీతయ్యలు శుక్రవారం మాధురి పంక్షన్ హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 7న జరిగే మినీ మహానాడుకు ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్రం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా. కాసాని జ్ఞానేశ్వర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సీనియర్ తెలుగుదేశం నాయకులు, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరావుతోపాటు మరి కొందరు ప్రముఖులు హాజరవుతున్నారని ఈ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1982 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9నెలల కాలంలోనే ఆంధ్ర రాష్ట్రంలోని తిరుగు లేని మెజార్టీసాధించి 1983వ సంవత్సరంలో తెలుగుదేశం అధికారంలోకి పాలన చేపట్టడం జరిగింది. పార్టీని స్థాపించిన అణతి కాలంలోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మహనీయుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. పీడిత, తాడిత ప్రజల క్షేమం కోసం కి లో రూ. 2 బియ్యం పథకం స్థాఫించి పేద ప్రజల కడుపు నింపారని వెంకటేశ్వరావు, విజయ్, సీతయ్య అన్నారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలుగు ప్రజలను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించేలా చేసిన గొప్ప రాజకీయ మేధావి, పేదల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకున్నప్పటికీ ఆయన ప్రవేశ పెట్టిన అనేక పథకాలు మన మధ్య నేడు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మినీ మహానాడు మాధురి పంక్షన్ హాలులో జరిగే



ముందు పట్టణ ప్రారంభ శివాలయంలో పార్టీ అతిధులచే ప్రత్యేక పూజలు, అనంతరం పార్టీ అభిమానులతో, కార్యకర్తలతో ర్యాలీగా వస్తూ మార్గ మధ్యలో రహదారి పక్కనే ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నేతలు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించనున్నారు. అనంతరం పట్టణంలో భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీతో సభ స్థలి మాధురి పంక్షన్ హాలుకు చేరుకొని పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మహానాడు కార్యక్రమ సభ ప్రారంభించనున్నట్లు వారు వివరించారు . ఈ మినీ మహానాడులో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎ ండగడుతూ పలు తీర్మానాలను ప్రవేశ పెట్టనున్నట్లు వారు వెంకటేశ్వరరావు, విజయ్, సీతయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు బొంతు శ్రీనివాసరావు, మోరంపూడి రవి, ముప్పటి శ్యామ్ సుధాకర్, కంచర్ల వెంకటేశ్వరరావు, నాయుడు రామ కోటేశ్వరరావు, వడ్లపూడి వేణు తదితరులు పాల్గొన్నారు.




## తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**కల్లూరు, మే 5, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ఆదేశాల మేరకు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామంలో అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని శుక్రవారం పరిశీలించారు. ధాన్యం మొలకలు వచ్చి తీవ్ర ఆందోళన చెందుతున్న రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్ళలో ప్రభుత్వ అధికారులు రైతు వైపు కన్నెత్తి చూడకపోవడం సిగ్గు చేటన్నారు. తడిసిన ప్రతి గింజ ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వనుకూరి నర్సింహారెడ్డి, గోసు వెంకటకృష్ణ, శీలం కృష్ణ, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, జమలయ్య, రైతులు చిలకా మనిబాబు, పిట్టల సంగీతరావు, మెరుగు భూషయ్య, చింతకాలయ శ్రీనివాసరావు, మారబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా అధికారి



**కల్లూరు, మే 5, ప్రభాతవార్త**
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని పుల్లయ్య బంజర, లక్ష్మీపురం, కొర్లగూడెం, బత్తులపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం డిఆర్‌డిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రావుల జయశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కమిటీ సభ్యులు, రైతులతో మాట్లాడారు. ధాన్యం ఎంత కొనుగోలు చేశారు, ఇంకా కొనుగోలు జరగవల్సింది ఎంత, రైతులు రవాణా జరుగుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ట్యాటెబ్రి రైతుల వివరాలు, మిల్లుల వివరాలు, సరఫరా, లారీల సరఫరా గురించి పరిశీలించారు. కొనుగోలు సెంటర్లకు సంబంధించి ప్రతి సెంటర్లో జరుగుతున్నటువంటి రైతులు ఇబ్బందులు తెలిపారు. వివరాలను అధికారులకు రిపోర్ట్ చేయటం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఎం. వెంకట రామారావు, సీసీ వెంకట రావమ్మ, వెంకయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకట రమణ, దీపిక, రైతులు, కొనుగోలు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

### ఎంపీడీవోగా బాధ్యతలను స్వీకరించిన కె.విజయభాస్కర్‌రెడ్డి

**కామేపల్లి,:** కామేపల్లి ఎంపీడీవోగా కె.విజయభాస్కర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మధిరకు బదిలీ కావడంతో ఆయన స్ధానంలో కుడుముల విజయభాస్కర్‌రెడ్డిని నియమించడంతో ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. విజయభాస్కర్‌రెడ్డికి ఎంపీవో జీవీఎస్, మండల పరిషత్ ఇన్‌చార్జ్ పర్యవేక్షకులు మైలవరపు సాంబశివరావు, కార్యాలయ సిబ్బంది, జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల సమగ్ర అభివృద్ధికి ,ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు.

# కార్యదర్శుల నిరవధిక సమ్మెకు సర్పంచ్‌ల మద్దతు

*నేలకొండపల్లి, మే 5 (ప్రభాతవార్త):* జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలు శుక్రవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరాయి. ఈ నిరవధిక సమ్మె దీక్షలకు రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య, సుర్దేపల్లి గ్రామ సర్పంచ్ తోళ్ళ వెంకటేశ్వర్లు తమ



మద్దతును, సంఘీభావంను తెలిపారు. జేపిఎస్‌లను క్రమబద్ధీకరించాలని, ఓపిఎస్‌లను జేపిఎస్‌లుగా మార్చి క్రమబద్ధీకరణ చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేసారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరసన సమ్మె దీక్షలను కొనసాగిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు బైరం దినేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, రామారావు, ఎస్.కె.ఇబ్రహీం, వీరబాబు, మహేష్‌రెడ్డి, నాగరాజు, ఏ.ప్రసాద్, కే.నాగేశ్వరరావు, వి.గోపిక, జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ

*నేలకొండపల్లి, మే 5 (ప్రభాతవార్త):* నేలకొండపల్లి మండలంలో శుక్రవారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి విస్తృతంగా పర్యటించారు. మండ్రాజుపల్లి కొత్తూరు గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన వజ్జ వెంకటరామారావు భౌతికకాయంను ఆయన సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం, మండ్రాజుపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న సిడిసి చైర్మన్



నెల్లూరి లీలాప్రసాదును, మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తోళ్ళ బుచ్చాలును ఆయన పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆతర్వాత, పైనంపల్లి గ్రామంలో ఎర్ర వెంకటరామారావు నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశం కార్యక్రమానికి ఆయన హజరై ఆశీస్సులు అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జ రమ్య, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, వజ్జ శ్రీనివాసరావు, కందరబోయిన భానుప్రసాదు, గొలుసు రవి, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాయల పుట్టినరోజు వేడుకలు



*నేలకొండపల్లి, మే 5 (ప్రభాతవార్త):* టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు జన్మదినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పిహెచ్‌సి నందు రోగులకు కాంగ్రెస్ నాయకులు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మండల కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, చిట్టా సైదిరెడ్డి, మాగం సైదులు, సూరేపల్లి రవి, దోసపాటి చంద్రశేఖర్, సుధాకర్, నందిగామ సత్యం, లింగయ్య, రవి, మామిడి కృష్ణ, వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, పగిడిమర్రి అజయ్, పెద్దపాక ముత్తయ్య, నరేష్, శ్రీనాథ్, బాలాజీ, హరీష్, గురుమూర్తి పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల నిరసన

*ముదిగొండ, మే 5, (ప్రభాతవార్త):* రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమ ఉద్యోగాన్ని రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని నిరసన చెపట్టి 8రోజులు కావస్తున్న ప్రభుత్వం కనీసం తమ నిరసనలు గురించి చర్చించకపోవడం చాలా బాధాకరమని ముదిగొండ మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా జూనియర్ కార్యదర్శుల పిల్లలు శుక్రవారం



రోజున వారి తల్లిదండ్రులకు మద్దతు తెలుపుతూ కేసీఆర్ తాత, మా అమ్మ, నాన్న ఉద్యోగాలన్ని రెగ్యులర్ చేయ్ తాతా అని ప్లె కార్డులు పట్టుకొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు.

## నిరుపేదలకు ఆర్థికంగా ఎదగడమే కేసీఆర్ లక్ష్యం



*తిరుమలాయపాలెం, మే 5, (ప్రభాతవార్త):* రాష్ట్రంలో నిరుపేదలు ఆర్థికంగా ఎదగడమే కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీకి హాజరై పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 40చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన 17 చెక్కులకు గాను రూ. 6,79,000లను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల ఆర్థిక అభివృద్ధి కోసం రూ. కోట్లను ఖర్చుచేసి పెడుతున్నారన్నారు. అనంతరం పడమటి తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ పనులను శంకుస్థాపన చేవారు. పాతర్లపాడు గ్రామంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయాన్ని సందర్శించి మాట్లాడుతూ.... ఆలయ అభివృద్ధి కొరకు నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గోల్‌తండా గ్రామంలో ఇటీవల ప్రతిష్ఠించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, సర్పంచులు దేవరం దేవేందర్‌రెడ్డి, నాదెండ్ల సురేష్, తహశీల్దార్ డి పుల్లయ్య, ఎంపీడీవో జయరాం, ఎంపీవో రాజేశ్వరి, డిప్యూటీ తహశీల్దార్ నర్సింహారావు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ లహరి, వీరయ్య పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన అధికారులు

*తిరుమలాయపాలెం, మే 5, (ప్రభాతవార్త):* బచ్చోడు గ్రామంలో రెడ్డి కుంట చెరువు అలుగుపై బ్రిడ్జి నిర్మాణానికి నీటిపారుదల శాఖాధికారి డీఈ బాణాల రమేష్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. చెరువు అలుగు అవతల సుమారు 700ఎకరాల భూమి కలదు. ఆ భూమిలో పంటలు సాగు చేయాలంటే ఇబ్బందులు పడుతున్నారని, రెడ్డికుంట చెరువులో నీళ్ళు ఉండటంతో అలుగు దాటి పొలాలలోకి వెళ్ళేందుకు ఇబ్బందులు పడుతున్నామని, బచ్చోడు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని కలిసి విన్నవించగా స్పందించి నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బ్రిడ్జి నిర్మాణ వ్యయాన్ని పరిశీలించేందుకు శుక్రవారం డి రమేష్‌రెడ్డి రెడ్డికుంట అలుగును పరిశీలించి బ్రిడ్జి నిర్మాణ వ్యయాన్ని ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. ఆయన వెంట గుజ్జ రామకృష్ణ, వేములపల్లి మల్లికార్జున్, ఆమంచి దయాకర్, అంగరేకులు ఉపేందర్, రావణబోయిన బుచ్చాలు, తదితర రైతులు పాల్గొన్నారు.






## ఘనంగా బుద్ధజయంతి ఉత్సవాలు



*నేలకొండపల్లి, మే 5 (ప్రభాతవార్త):* భారతీయ బౌద్ధ మహసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుద్దిస్టులు శుక్రవారం నేలకొండపల్లి లోని బౌద్దస్తూపం వద్ద 2567వ వైశాఖ బుద్ధ పౌర్ణమిను పురస్కరించుకుని బుద్ధజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో బుద్దిస్టులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బౌద్ధస్తూపం వద్ద బుద్ధవందనం కార్యక్రమంను బౌద్ధ భిక్షువు అరియ నాగసేనబోధి, బహుజన నేత బసవయ్య నిర్వహించారు. బుద్ధుడు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలు ఏర్పాటు చేసి బుద్ధం శరణం గచ్ఛామి, సఘం శరణం గచ్ఛామి అంటూ ప్రార్ధనలు చేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పెద్దపాక వెంకట్, రాష్ట్ర బిఎస్ఐ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.అంబేద్కర్ మాట్లాడుతూ ఈ దేశంలో సమస్యలన్ని పరిష్కారానికి బౌద్ధం ఒక్కటే మార్గమని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో బుద్దిస్టులు మట్టె గురుమూర్తి, పి.వెంకట్, సంజీవరావు, పగిడికత్తుల ఈదయ్య, వరంగల్, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాల బిఎస్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి: బ్రహ్మయ్య



*నేలకొండపల్లి, మే 5 (ప్రభాతవార్త):* రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి నందు తెలంగాణ లైట్ గూడ్స్ అండ్ ట్రాలీఆటో ఓనర్స్ సహకార సంఘం కార్యాలయంను ఆయన ప్రారంభించారు. అలాగే, మేడే ఉత్సవాలలో భాగంగా మేడే జండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవసలహదారులు నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, సలహదారుడుగా వార్డు మెంబర్ గొలుసు రవి, ప్రసాదు, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పసుపులేటి కమలాకరరావు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్పందించకుంటే దీక్ష చేపడతా

**- జూనియర్ కార్యదర్శులది గొంతెమ్మ కోర్కెకాదు**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, మే 5 – ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు పనిభద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పే స్కేల్ ప్రకటించాలని, కార్యదర్శుల డిమాండ్‌పై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే వారి తరపున నిరవదిక దీక్షకైనా వెనుకాడబోమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కల్టెరేట్ వద్ద పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన దీక్షల శిబిరాన్ని శుక్రవా రం కూనం నేని సందర్శించి సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ తరపున సంఘీభావం తెలిపారు. కార్యదర్శులు చైతన్య వంతమై తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో కొట్లాటకు దిగడం అభిన ందనీయమని, సమస్యపై ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమాలు కొనసాగించాలని పిలుపు నిచ్చారు. మూడు సంవత్సరాలుగా ప్రొబేషన్ పిరియడ్‌గా నిర్ణయి ంచిన ప్రభుత్వం ఆ తర్వాత మరో సంవత్సరం ప్రొబేషన్ పొడిగిస్తూ జీవో విడుదల చేసిందని, నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన వారిని వెంటనే రెగ్యులర్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో సాబీర్‌పాషా, వీసంశెట్టి పూర్ణచం దర్‌రా వు, ఉప్పుశ్శెట్టి రాహుల్, వంశీకృష్ణ, సురేష్, రణ ధీర్, షర్మిల, సంతోష్‌కుమార్‌లు పాల్గొన్నారు.



# చోరీ కేసును గంటలో ఛేధించి నిందుతుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**- రూ.48వేల విలువ చేసే 8 గ్రాముల బంగారం స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్‌వారియర్**

**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త:** ఖమ్మం పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ విష్ణు ఎస్ వారియర్ మాట్లాడుతూ .. ఖమ్మం రూరల్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుమారు 4 గంటలకు సిసిఎస్, ఖమ్మం రూరల్ పోలీసులకు నమ్మదగిన సమాచారంపై పెద్ద తండా వద్ద ఒక వ్యక్తిని ఆటోతో అదుపులోకి తీసుకొని విచారించినట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. నిందుతుడిది ఖమ్మం రూరల్ మండలం, గుండాల తండా గ్రామం తనగంపాడు పంచాయతీ నివాసి అయిన గూగులోత్ మోహన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుండి బంగారు ఆభరణాలు స్వాధినం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందుతుడి జల్సాలకు అలవాటు పడి ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో నేర ప్రవృత్తి ఎంచుకొని శుక్రవారం మధ్యాహనం 12:30 గంటల సమయంలో పాత బస్ స్టాండ్ వద్ద ఫిర్యాదిరాలు తల్లి అయిన రాంబాబు పందిళ్లపల్లి చింతకాని మండలం అను ఆమెను రామ్ లీలా ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్ళుటకు ఆటో కిరాయికి ఎక్కించుకొని ఆమెను రామ్‌లీలా ఫంక్షన్ హాల్ వద్దకు తీసుకొని వెళ్లకుండా గూడురుపాడు ఊరు దాటిన తర్వాత శ్మశాణ వాటిక వద్దకు తీసుకొని వెళ్లి ఆమెను రాయితో తలపై కొట్టి మెడలోని బంగారు గొలుసును తీసుకొని పోయినట్లు తెలిపాడు. చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న ఏసీపీ సీసీఎస్ టీ.రవి, ఏసీపీ ఖమ్మం రూరల్ బస్వారెడ్డి, సీసీఎస్ సీ.ఐ ఎన్.మల్లయ్య, ఖమ్మం రూరల్ సీ.ఐ రాజా రెడ్డి, ఎస్సైలు, పోలీసు సిబ్బందిని పోలీసు కమిషనర్ అభినందించారు.

# ఎస్ఎస్ అండర్ వాటర్ ఫిష్ టెన్నెల్ ఎక్స్పో ఎగ్జిబిషన్ ప్రారంభం

**ప్రారంభించిన ఖమ్మం సుడా చైర్మన్ విజయ్‌కుమార్**

**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నందు ప్రొప్రైటర్ కార్తికేయ శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ అండర్ వాటర్ ఫిష్ టన్నెల్ ఎక్స్పో ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం ఖమ్మం సుడా చైర్మన్



బచ్చు విజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన 50వేల రకాల అండర్ వాటర్ ఫిష్ టన్నెల్ ఎక్స్పో స్టాల్స్‌ను వీక్షించారు. ఈ సంవత్సరం వేసవి సెలవులలో పిల్లల ఆటల కొరకు ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన వారి బృందాని అభినందించారు. ఎగ్జిబిషన్ నందు చిన్న పెద్ద పిల్లల ఆటల వస్తువులు, 50 రకాల వస్త్రాల దుకాణాలు, స్టాల్స్ ఏర్పాటు చేయడం, ఎగ్జిబిషన్ నేటి నుండి 40 రోజుల వరకు ఉంటుంది. ఎగ్జిబిషన్ సమయం ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 10 గంటల వరకు ఉంటుంది. కావున నగర ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాలెపు విజయ వెంకటరమణ, బుడిగం శ్రీనివాసరావు, రాపర్తి శరత్, నాయకులు గౌరీనాథ్, జాని, ఎగ్జిమిషన్ నిర్వాహకులు కార్తికేయ, శ్రీనివాస్, సంతోష్, అంజి, వెంకటేష్, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# నేడు సింథటిక్ టెన్నిస్ కోర్టు ప్రారంభం

**ఖమ్మం, మే 5, ప్రభాతవార్త:** స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.93 లక్షలతో నిర్మించిన (3) సింథటిక్ టెన్నిస్ కోర్టులను నేడు (శనివారం) రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించి క్రీడాకారులకు అందుబాటులోకి తేనున్నారని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడాకారుల సౌకర్యార్థం ఈ మూడు లాలన సింథటిక్ టెన్నిస్ కోర్టుల్లో విద్యుత్ దీపాలు,గ్యాలరీ, డ్రష్ చేంజ్ గదులు, లాకర్స్, వాష్ రూమ్, సౌకార్యాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.



# పోక్సో కేసులో వ్యక్తికి 20 సంవత్సరాలు జైలుశిక్ష

**- తీర్పు చెప్పిన కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జి శ్యాంశ్రీ**

**కొత్తగూడెం లీగల్, మే 5 – ప్రభాతవార్త:** మైనర్ బాలికను వివాహం చేసుకుంటానని నమ్మించి లోపర్చుకున్న వ్యక్తికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జి (పోక్సో స్పెషల్ జడ్జి) ఎం.శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... ఆళ్లపల్లి మండలం పెద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన మైనర్ బాలిక తండ్రి తన కుతురైన మైనర్ బాలికను వివాహం చేసుకఉంటానని నమ్మించి అదే గ్రామానికి చెందిన తాటి ప్రవీణ్ అనే వ్యక్తి ఎవరూ లేని సమయంలో బలవంతంగా శారీరకంగా వాడుకు న్నాడని, వివాహం చేసుకోమనగా నిరాకరించి బెదిరించాడు. గ్రామ పెద్దల వద్ద పంచాయతీ పెట్టగా పెళ్లికి అంగీకరించి వెళ్లిపోయాడని, తన కూతురు అవమాన భారంతో పురుగుల మందు తాటి ఆత్మహత్యకు పాల్పడిందని, 23.09.2020న ఆళ్లపల్లి పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. 2020 అక్టోబర్ 4న తన కూతురు చనిపోయింది. అప్పటి ఇల్లెందు డీఎస్పీ రవీందర్‌రెడ్డి కేసును దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాడు., కోర్టులో 14 మంది సాక్షుల విచారణ అనంతరం ఐపీసీ సెక్షన్ 366(ఏ) ప్రకారం ఏడు సంవత్సరాలు, రూ.10 వేలు జరిమానా, సెక్షన్ 305 ప్రకారం మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా, పోక్సో సెక్షన్ 6 ప్రకారం పది సంవత్సరాలు జైలుశిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ పీవీడీ లక్ష్మీ వాదించారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేగా కాంతారావు

**కరకగూడెం,ప్రభాతవార్తః** కరకగూడెం మండలానికి చెందిన 40 మంది కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 40 లక్షల రూపాయల విలువగల చెక్కులను తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు పంపిణీ చేశారు.గురువారం కరకగూడెం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు.పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది



పేద కుటుంబాలకు పెండ్లిల ఖర్చు తగ్గిందని తెలిపారు.ఆడ పిల్లలబారం తల్లి దండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి,షాదీ మబారక్ పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఉషాశారద,ఎంపిడిఓ శంకర్,ఏపీపీ రేగా కాళిక,సర్పంచ్ ఊకే రామనాథం,ఎపీటీసీ శైలజ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తధితరులు పాల్గొన్నారు.


